కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 26 అక్టోబర్ 2024

సంపుటి: 14, సంచిక: 206, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

సుప్రీం చీఫ్‌గా... 11న జస్టిస్ ఖన్నా ప్రమాణం

ఆరు నెలలపాటు పదవిలో కొనసాగనున్న ఖన్నా

న్యూఢిల్లీ అక్టోబర్ 25(నిఘా న్యూస్): భారత సుప్రీం తదుపరి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఆయన ఈ నెల 11న బాధ్యతలు చేపడతారు. కేవలంఆరు నెలలు మాత్రమే పదవిలో కొనసాగుతారు. ప్రస్తుతం ..మిగతా 2లో

కుప్పలు తెప్పలుగా మృతి చెందిన వానరాలు

విష ప్రయోగం చేశారా.. అని అనుమానాలు

2

సర్దార్ పటేల్ తరహాలో బాపు ఘాట్‌లో మహాత్ముని విగ్రహం

తెలంగాణ అభివృద్ధిని వ్యతిరేకిస్తున్న కేంద్రం

- మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకుంటున్న బీఆర్ఎస్, బీజేపీ
- సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు

హైదరాబాద్ అక్టోబర్ 25(నిఘా న్యూస్): మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ గాంధీ వారసులుగా అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతాం. కానీ బీజేపీ, బీఆర్ఎస్ వీటిని ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడిరచారు. గాంధీ ఐడియాలజీ కేంద్రంగా బాపూ ఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా నగరంలోని బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేస్తాం. దేశం మొత్తం మాట్లాడుకుంటున్న సర్దార్ పటేల్ విగ్రహం తరహాలో హైదరాబాద్‌లోని బాపూ ఘాట్‌లో మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు. తెలంగాణలో ఫాంహౌస్ పాలిటిక్స్ చేస్తున్నారని, దేశంలో ఎక్కడైనా ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా ఉన్నారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్యాలెస్ పాలిటిక్స్ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అధికారం కోల్పోయినా కేసీఆర్ ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా ప్రజల తరఫున గొంతుక అసెంబ్లీలో వినిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంపై మాజీ సీఎం కేసీఆర్‌కు నమ్మకం ఉందా అని ప్రశ్నించారు. కేసీఆర్ తనని తాను ఓ జమీందార్‌గా భావిస్తున్నారు. ఇలాంటి ..మిగతా 2లో

మోదీతో జర్మన్ ఛాన్స్‌లర్ భేటీ

న్యూఢిల్లీ అక్టోబర్ 25 (నిఘా న్యూస్): భారత ప్రధాని నరేంద్రమోదీతో జర్మన్ ఛాన్స్‌లర్ ఒలాఫ్ స్కోల్జ్ సమావేశమయ్యారు. పలు అంశాలపై చర్చించేందుకు గాను శుక్రవారం వీరిద్దరూ సమావేశమయ్యారు. ఇందులో భాగంగానే ఇరు దేశాల మధ్య పలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా రక్షణ, వాణిజ్యం, స్వచ్ఛ ఇంధన రంగాలపై ఇరువురు నేతలు విస్తృత స్థాయిలో చర్చలు జరపున్నట్లు తెలుస్తోంది. 18వ ఆసియా పసిఫిక్ కాన్ఫరెన్స్ ..మిగతా 2లో

తల్లిపై కేసు వేసిన.... దుర్మార్గుడు జగన్

వైఎస్ అభిమానులకు విషయం తెలియాలనే బహిరంగ లేఖ

మూడు పేజీల్లో కుటుంబ వ్యవహారాలపై వివరణ

జగన్ ఆస్తి పంపకాల్లో చేసిన మోసాలపై ఏకరువు

సొంత పత్రికలో తప్పుడు వార్తలతో లేఖ రాసానని వెల్లడి

విజయవాడ అక్టోబర్ 25(నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వైఎస్ఆర్ అభిమానులకు సంచలన లేఖ రాశారు. 3 పేజీల బహిరంగ లేఖ రాసిన ఆమె అందులో సంచలన విషయాలు వెల్లడిరచారు. సాక్షి పేపర్, ఛానెల్‌లో తనపై ప్రసారం చేస్తున్న వార్తలపై స్పష్టతను ఇస్తూ ఇవీ వాస్తవాలంటూ కీలక వివరాలను వెల్లడిరచారు. వైఎస్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లేఖ రాసినట్లు పేర్కొన్నారు. 'ఈరోజు పొద్దున సాక్షి పేపర్ చూశాను. సాక్షి మీడియా జగన్ మోహన్ రెడ్డి చేతిలో ఉంది. కాబట్టి ఏదైనా నమ్మించగలరు. అయినా వైఎస్సార్ అభిమానులకు అసలు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నం నాది. అమ్మ వైఎస్ విజయమ్మ, నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఒక పుస్తకం రాశారు. అందులో నాన్న గురించి ప్రత్యేకంగా ఒక మాట రాశారు. 'రాజశేఖర్ రెడ్డి కి లోకం అంతా ఒకెత్తయితే.. తన బిడ్డ షర్మిల ఒకెత్తు అని రాశారు. నాన్నకు నేనంటే ప్రాణం. నాన్న నన్ను ..మిగతా 2లో

కాంగ్రెస్ ఓ... డ్రామా కంపెనీ

గతంలో కేసీఆర్ ఇస్తాంబుల్ లాగా, నేడు రేవంత్ రెడ్డి లండన్ సీయోను అంటున్నాడు

ఆరు గ్యారెంటీలను డైవర్ట్ చేసేందుకే హైడ్రా మూసీ అంటూ డ్రామాలు

- ఆరు గ్యారెంటీలను గారడీలుగా మార్చిన ప్రభుత్వం
- ఒకనాడు మంచి నీళ్ళను అందించిన మూసి నేడు విషం కక్కుతుంది
- సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం
- మూసీ బాధితుల కోసం జైలుకు వెళ్లేందుకు సిద్ధం
- సుందరీకరణకు ఓకే.. ఇండ్ల కూల్చివేతలకు నో
- రాబర్ట్ వాద్రాకు ప్రాజెక్ట్ కట్టబెట్టే యత్నం
- మూసీ బాధితులకు మద్దతుగా బీజేపీ ధర్నా

మూసి పునరుజ్జీవం భారీ కుంభకోణం.. బీఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కార్

హైదరాబాద్ అక్టోబర్ 25(నిఘా న్యూస్): మూసీ సుందరీకరణకుతాము వ్యతిరేకం కాదని,మూసీ పరివాహకంలో పేదలను తరిమివేయడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని బిజెపి స్పష్టం చేసింది. పేదలకు అన్యాయం జరగకుండా మూసీ సుందరీకరణ చేపడితే తాము కరసేవ కూడా చేస్తామని స్పష్టం చేసింది. మూసీ పేదలకు మద్దతుగా ఇందిరాపార్క్ వద్ద బిజెపి చేపట్టిన ధర్నాలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్, మహేశ్వర్ రెడ్డి తదితరులు మాట్లాడారు. మూసీ ప్రాజెక్ట్‌కు లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న వారు మూడు నెలల పాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటే ప్రాజెక్టును విరమించుకుంటానంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన సవాల్‌ను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం. మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల కోసం వారి ఇళ్లలో నివాసం ఉండేందుకు మేము సిద్ధం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తి కావస్తోందని. నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికి రేవంత్ సర్కార్ శంకుస్థాపన చేయలేదని, భూమి పూజ చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇవ్వకపోగా ఏండ్లుగా నివసిస్తున్న నిరుపేదల ఇండ్లను కూలుస్తోందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలను గారడీలుగా మార్చి మసిపూసి మారేడుకాయ చేశారన్నారు. ప్రజలను సోనియా, రాహుల్, రేవంత్ మభ్యపెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. ప్రజల ఇండ్లకు మార్కింగ్ వేసి ప్రజలను భయపెట్టారని తెలిపారు. కేసీఆర్ దారిలోనే రేవంత్ వెళ్తున్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని కానీ పేదల ఇండ్లను కూలిస్తే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు. మూసీకి ఇరువైపులా రిట్నింగ్ వాల్ సుందరీకరణ చేసుకోవాలన్నారు. మూసీ బాధితులు ఎవరైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్‌కు మూసీ పక్కన ఉండలేక పోతున్నామని చెప్పారా మా ఇండ్లు ..మిగతా 2లో

ఏక్ పోలీస్... ఏక్ స్టేట్ విధానం అమలు చేయాలి

సెక్రటేరియట్ వద్ద పోలీసు భార్యల ఆందోళన

పోలీసు భార్య చెంప చెల్లుమనిపించిన మహిళా పోలీస్

హైదరాబాద్ అక్టోబర్ 25 (నిఘా న్యూస్): పోలీస్ కుటుంబాల ఆందోళన సచివాలయం ముందు ధర్నాకు యత్నం ఏక్ పోలీస్-ఏక్ స్టేట్' విధానాన్ని అమలు చేయాలి అడ్డుకుని పంపించేసిన పోలీసులు పోలీస్ కానిస్టేబుల్ భార్యల ముట్టడితో సచివాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. 'ఏక్ పోలీస్ ఏక్ స్టేట్' విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసు కానిస్టేబుల్ భార్యలు శుక్రవారం నాడు సచివాలయం ముట్టడికి యత్నించారు. 'ఏక్ పోలీస్-ఏక్ స్టేట్' విధానాన్ని అమలు చేసి తమ భర్తలకు ఒక దగ్గర డ్యూటీ చేసే అవకాశం కల్పించాలని కానిస్టేబుళ్ల భార్యలు డిమాండ్ చేశారు. అది అమలు అయ్యే వరకు మెస్ తీసివేసి ఒకే దగ్గర 3 నుంచి 5 సంవత్సరాలు ..మిగతా 2లో

విద్యుత్తు అంటే వ్యాపారం కాదు

కరెంటే ఛార్జీలే తెలంగాణ ఉద్యమ పునాది

కాంగ్రెస్ పది నెలల పాలనలో మళ్లీ పాతరోజులు

ఛార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించండి

ఈఆర్‌సీ బహిరంగ విచారణలో కేటీఆర్ వినతి

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 25 (నిఘా న్యూస్): కరెంట్ ఛార్జీల పెంపు కారణంగానే తెలంగాణ ఉద్యమం పుట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆనాడు ఛార్జీలు పెంచితేనే కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టారని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే అదే పరిస్థితి తేవటం శోచనీయమని అన్నారు. ఈఆర్సీ ఛైర్మన్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని.. ఈ ప్రాంత బిడ్డగా తెలంగాణ ప్రయోజనాలకు నష్టం చేకూర్చే ప్రతిపాదనలను తిరస్కరించాలని మిమ్మల్ని కోరుతున్నా అని అన్నారు. విద్యుత్ వ్యాపార వస్తువుగా చూడవద్దని.. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి చోదక శక్తిగా భావించాలని కోరారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు సంబంధించి ఈఆర్సీ సిరిసిల్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా నియోజకవర్గంలోని సెస్ అనేది చాలా ప్రతిష్టాత్మక సంస్థ అని కేటీఆర్ తెలిపారు. దేశంలో సహకార రంగంలో ఉన్న చాలా తక్కువ విద్యుత్ సంస్థల్లో సెస్ ఒక్కటి అని చెప్పారు. మా నేతృత్వంలోని ఇక్కడి సెస్ పాలక వర్గం బ్రహ్మాండంగా పనిచేస్తోందని అన్నారు. డిస్కంలతో పోల్చితే మా సెస్ పనితీరు 100 శాతం మెరుగు అని గర్వంగా చెబుతున్నా అని అన్నారు. గతంలో సెస్ ను రాష్ట్ర ప్రభుత్వంలోని సంస్థల్లో కలపాలని ప్రయత్నిస్తే ఇక్కడి ప్రాంత వాసులు వ్యతిరేకించారని గుర్తుచేశారు. వ్యవసాయ విద్యుత్‌ను 5 నుంచి 7.5 హెచ్‌పీకి పెంచాలని.. 7.5 హెచ్‌పీకి సబ్సిడీ ఇవ్వాలని కోరారు. గతంలో ఎస్‌పీసీడీఎల్ సగటు ..మిగతా 2లో

ఏం పీక్కుంటారో పీక్కోండి

అడ్డమైన కేసులతో జైలుకు పంపుతారా

వచ్చినంక లెక్క తేలుస్తాం చూసుకోండి

పొంగులేటి బాంబుల వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందన

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 25 (నిఘా న్యూస్): దీపావళికి ముందే బాంబులు పేలుతాయన్న మంత్రి పొంగులేటి వయాఖ్యలపై స్పందించిన కేటీఆర్.. ఎవ్వరూ దీనికి భయపడరని అన్నారు. అయన పై జరిగిన ఈడి రైట్స్ కావచ్చని ఎద్దేవా చేశారు. లేదా సిఎ రేవంత్ రెడ్డి బావమర్దికి సంబంధించిన కేసులు కావన్నారు. ఎం ..మిగతా 2లో

ఏపీ శాసిస్తే కేంద్రం పాటించాలి

నెరవేరుతున్న ఏపీ ప్రజల ఆశలు.. కేంద్రం నుంచి భారీగా నిధులు

అమరావతి అక్టోబర్ 25 (నిఘా న్యూస్): ఏపీ ప్రజల ఆశలు నెరవేరుతున్నాయి రాజధాని వాసుల కలలు చిగురిస్తున్నాయి. ప్రతి దాంట్లో ఏపీకి కేంద్రం నుంచి అగ్ర తాంబూళం అందుతోంది. అడిగిందే తడువుగా ఏపీకి నిధుల వరద పారిస్తోంది. ఒక్క రాజధానికే ..మిగతా 2లో

మంత్రి కొండాకు కోర్టు మొట్టికాయ

ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దు

విచారణ వచ్చే నెల 21కి వాయిదా

2

తిరుపతిలో హోటళ్లకు బాంబు బెదిరింపులు

విస్తృతంగా తనిఖీలు చేసిన పోలీసులు

2

సుప్రీం చీఫ్‌గా 11న జస్టిస్ ఖన్నా ప్రమాణం

మొదటి పేజీ తరువాయి...

సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ ఖన్నా, ప్రస్తుత సిజెఐ చంద్రచూడ్ పదవీ విరమణ తర్వాత నవంబర్ 11న ఆ పదవిని చేపట్టనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ ఇప్పటికే జస్టిస్ ఖన్నా పేరును తుదిపరి ప్రధాన న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేశారు. ప్రస్తుత న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేసిన ఒక రోజు తర్వాత, నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ నవంబర్ 8, 2022న సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ ఖన్నా నియామకానికి ప్రభుత్వ ఆమోదాన్ని ధృవీకరిస్తూ, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని ప్రకటించారు. జస్టిస్ ఖన్నా 183 రోజులు మాత్రమే సీజేఐ ఉండనున్నారు. అంటే ఆయన కేవలం ఆరు నెలలు మాత్రమే ఈ పదవిలో ఉంటారన్నమాట. అతను మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి హన్స్ రాజ్ ఖన్నా మేనల్లుడు జస్టిస్ సంజీవ్ ఖన్నా జబల్‌పూర్ కేసులో ఇచ్చిన తీర్పుతో ఆయన ప్రసిద్ధి చెందాడు.

లిల్లీ ఫ్లోరెన్స్‌కి ఏపీ ఎన్జీవో ఘన సన్మానం

ప్రొద్దుటూరు అక్టోబర్ 25 (నిఘా న్యూస్): ఏపీ ఎన్జీవో హోమ్ లో బుధవారం కడపలో జరిగిన ఏపి గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ ఎన్నికలలో పోటీ చేసి జిల్లా కార్యదర్శిగా ఎన్నిక అయిన హెడ్ నర్స్ లిల్లీ ఫ్లోరెన్స్ ని శుక్రవారం ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో అధ్యక్షులు కే జే రఘు రామిరెడ్డి వారి కార్యవర్గం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి లిల్లీ ఫ్లోరెన్స్ మాట్లాడుతూ తనకు ఈ కార్యదర్శి పదవి రావడానికి ప్రధాన కారణం రఘు రామిరెడ్డి మరియు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని తన సహచర ఉద్యోగినిలతో పాటు జిల్లా నలుమూలల గవర్నమెంట్ ఆసుపత్రులలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు, హెడ్ నర్సులు, జిల్లా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు వారి కార్యవర్గంతో పాటు అన్ని తాలూకా అధ్యక్షుల సహాయం అందించారని, వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అలాగే చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్న నర్సుల అసోసియేషన్ కు ఎన్నికలు జరగడానికి ముక్య కారకులైన ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డికి ధన్యవాదాలు, మరియు అభినందనలు తెలియజేశారు. నర్సుల సమస్యలు పరిష్కారం కాకుండా చాలా ఉన్నవని, అవి అన్నీ కూడా ఏపీ నర్సుల రాష్ట్ర కార్యవర్గం ఏర్పడ్డ తరువాత రాష్ట్ర అధ్యక్షులు మరియు కార్యవర్గం ద్వారా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ వారి సహకారం తీసుకొని సమస్యల పరిష్కారం లో నా వంతు పాత్ర పోషిస్తా అని తెలిపారు. రఘు రామిరెడ్డి నామినేషన్ దగ్గర నుండి గెలిచిన అంతవరకు తమకు పూర్తి స్థాయిలో అన్ని రకాలుగా సహాయం అందించడం కాకుండా జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు తిరిగి ఓటు వేయించడం లో ప్రధాన పాత్ర పోషించారని, కావున తాము కూడా అన్నకు అన్ని విషయాలు లలో చేదోడు వాదోడు గా ఉంటామని తెలిపారు. తదుపరి ఏపీ ఎన్జీవో అధ్యక్షులు రఘురామిరెడ్డి మాట్లాడుతూ కొత్త గా యెన్నిక అయినా జిల్లా నర్సుల అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక అయిన అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఏపీ ఎన్జీవో అసోసియేషన్, నర్సుల అసోసియేషన్ లు అన్న, చెల్లెలు బందం తో ముందుకు నడుస్తూ చెల్లెలు లకు ఏ అవసరం వచ్చిన అన్న ముందు ఉన్నట్లు మేము కూడా నర్సుల అసోసియేషన్ వారికి వారి సమస్యలు పరిష్కరించడంలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రొద్దుటూరు నుండి జిల్లా కార్యదర్శి గా లిల్లీ ఫ్లోరెన్స్ ఎన్నిక అవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పద్మావతి తో పాటు జిల్లా అధ్యక్షులు వారి కార్యవర్గం సభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ సమస్యల పరిష్కారంలో ముందు ఉండి మంచి పేరు తెచ్చు కోవాలని కోరారు.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు, 2 డిఏ లు, 11వ పీఆర్సీ ఆరియర్స్, ,పెండింగ్ సరెండర్ ఎన్ క్యాష్ మెంట్, లీవ్ ఎన్ క్యాష్ మెంట్, 12వ పిఆర్సీ కమిటీ వేయాలి, అంతవరకు ఐఆర్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. తదుపరి లిల్లీ ఫ్లోరెన్స్ ని ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో తాలూకా ఏపీ ఎన్జీవో అసోసియేట్ ప్రెసిడెంట్ సదాశివ, కోశాధికారి ప్రమీల, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభంజన రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జయంతి, శివ రామానుజం, మధు, నాగరాజు, సంధ్య, వుమెన్ జాయింట్ సెక్రటరీ సంధ్యా రాణి, జాయింట్ సెక్రటరీ లు, రాజ శేఖర్, మహేశ్వర య్య, ఉమా మహేశ్వర రెడ్డి, ఏపి వివిపి జిల్లా సెక్రటరీ దేవమణి, జిల్లా ఆసుపత్రి సిబ్బంది, మాజీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సర్దార్ పటేల్ తరహాలో బాపు ఘాట్‌లో మహాత్ముని విగ్రహం

మొదటి పేజీ తరువాయి...

వారిని ప్రజలు ఎక్కువ రోజులు సహించరని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీకి, మాజీ సీఎం కేసీఆర్‌కి తాను ఒకటే మాట చెబుతున్నానని నిజంగానే అభివృద్ధి జరగాలని భావిస్తే తనతో మాట్లాడాలన్నారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని రాజకీయాలు చేయాలని, దాంతో అభివృద్ధికి ఏ ఆటంకాలు ఉండవన్నారు. తెలంగాణలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం వ్యతిరేకిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

మోదీతో జర్మన్ ఛాన్స్‌లర్ భేటీ

మొదటి పేజీ తరువాయి...

ఆఫ్ జర్మన్ బిజినెస్‌లో పాల్గొనేందుకు జర్మనీ ఛాన్స్‌లర్ గురువారం భారత్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీకి వచ్చారు. గురువారం అర్ధరాత్రి వచ్చిన ఛాన్సలర్‌ను రాష్ట్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిత్యానంద రాయ్ కలుసుకున్నారు. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు స్కోల్జ్ అక్టోబర్ 24 నుంచి 26 వరకు భారత్‌లో అధికారికంగా పర్యటిస్తారని ఇప్పటికే ప్రకటించారు. మెరుగైన భద్రత, రక్షణ సహకారంతో పాటు ఆర్థిక సహకారం, స్థిరమైన అభివృద్ధి భాగస్వామ్యంపై ఇరువురు నేతలు చర్చించనున్నారని తెలుస్తోంది. అదే విధంగా శుక్రవారం ఢిల్లీలో జరగనున్న 18వ ఆసియా పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్ సమ్మిట్‌లో ఇరువురు నేతలు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జర్మనీతో పాటు ఇతర దేశాలకు చెందిన వ్యాపారులు, అధికారులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొననున్నారు. అనంతరం జర్మీ ఛాన్స్‌లర్ గోవాకు వెళ్లనున్నారు. భారత్, జర్మనీలు 2000 నుంచి వ్యూహాత్మాక భాగస్వామ్యం కలిగిఉన్నట్లు భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

తిరుపతిలో హోటళ్లకు బాంబు బెదిరింపులు

తిరుపతి అక్టోబర్ 25 (నిఘా న్యూస్): తిరుపతిలో బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. స్టార్ హోటళ్లను పేల్చేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. లీలామహల్ సమీపంలోని మూడు ప్రైవేటు హోటళ్లు, కపిలతీర్థం, అలిపిరి సమీపంలోని హోటళ్లకు మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. నగదు ఇవ్వాలని, లేదంటే చంపుతామని, మీ హోటళ్లలో పలుచోట్ల బాంబులు పెట్టామని హెచ్చరించినట్లు తెలుస్తుంది. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. హోటల్స్‌లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే ఎక్కడా పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించారు. బాంబు బూచీ సమాచారంతో నగర వాసులు ఉలిక్కిపడ్డారు. కాగా, ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మెయిల్ ఎవరుచేశారు. ఎక్కడి నుంచి వచ్చాయనే విషయంపై ఆరాతీస్తున్నారు. తిరుపతి విమానాశ్రయంలో స్టార్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎస్5-154 విమానానికి బాంబు బెదిరింపు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఆదమ్‌లాన్‌జా 333 పేరుతో ఉన్న ఎక్స్ ఖాతా నుంచి బెదిరింపు మెసేజ్ పంపినట్లు చెప్పారు. వెంటనే అప్రమత్తమై ఎయిర్‌పోర్టుకు సమాచారం అందించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కాంగ్రెస్ ఓ డ్రామా కంపెనీ

మొదటి పేజీ తరువాయి...

కూల్చమన్నారా. రేవంత్‌కు కలపడినట్టు ఉంది. అయితే ఆ కల లక్షన్నర కోట్లపైన అయి ఉండొచ్చు కానీ పేద ప్రజలకు మంచి చేయాలనేది మాత్రం కాదు అంటూ వ్యాఖ్యలు చేశారు. మూసీ బాధితులకు అండగా బీజేపీ ఉంటుందని స్పష్టం చేశారు. వారికోసం అవసరమైతే చంచల్ గూడ జైలుకు అయినా, చర్లపల్లి జైలుకు అయినా వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రేవంత్ పోలీసులతో వస్తాడా ఎలా వస్తాడో కానీ బస్తీల్లోకి రావాలి. ఆయన్ను ప్రజలు ఏమనకుండా మేము రక్షణగా ఉంటాం. సెక్యూరిటీ విషయంలో ఆయనకు చింత అక్కర్లేదు. డ్రైనేజీ సిస్టం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యం. రేవంత్‌కు పేదలకు కనీస సౌకర్యాలు అందించడం ముఖ్యమా మూసీ సుందరీకరణ అవసరమో తేల్చుకోవాలి. వాస్తవానికి మాకు రెండూ ముఖ్యమే.. కానీ ముందు పేదలకు మౌలిక సదుపాయాలు కల్పించి తర్వాత సుందరీకరణ చేసేవాళ్ళం. కాంగ్రెస్ ప్రభుత్వానికి దిశ, దశ లేదు. ఎలా ఆర్థిక వనరులు సమకూర్చుకుంటారో కూడా తెలియడం లేదు. ఒక బస్తీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాష్టికానికి ఓ వ్యక్తి గుండెపోటుతో చనిపోయారని తెలిసింది. మూసీ పరివాహక ప్రాంత ప్రజలు ఆవేదన చెందకండి.మీకు అండగా బీజేపీ ఉంటుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. మూసీప్రాజెక్ట్ అంతా రాబర్ట్ వాద్రా కోసమే అని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు, ఈ ప్రాజెక్ట్ చేపడుతున్నారని అన్నారు. రాబర్ట్ వాద్రా ఇటీవల హైదరాబాద్ వచ్చి గుడిని దర్శించారని అంటున్నారని, అసలు విషయం మూసీ ప్రాజెక్ట్ కోసమేనని అన్నారు. మొన్నటి వరకు హైడ్రా జరిగింది. ఆ బాధితుల్లో జేసీబీ, బుల్డోజర్లు అనే భయం కనిపించాయి. ఇప్పుడు మూసీ బాధితులను చూస్తుంటే వారిలో బీజేపీ ఉందనే భరోసా కనిపిస్తోంది. కాంగ్రెస్ విధానాలపై ప్రజలకు అండగా ఉండి బరా బర్ కొట్లాడుతాం అని బండి సంజయ్ స్పష్టం చేశారు. మూసీ ఒకప్పుడు మంచినీళ్లు అందించిందని ఇప్పుడు విషం కక్కుతోందన్నారు. నేను పాదయాత్ర చేసినప్పుడు కళ్లారా చూశా. మూసీ సర్వ నాశనం కావడానికి కారణం కాంగ్రెస్. పరిశ్రమలకు అడ్డగోలుగా పెట్టుకోవాలని చెప్పి అనుమతి ఇచ్చింది వారు కాదా. మొన్న రేవంత్ లండన్ పోయి ఒక నది చూశాడు. అది చూసే లక్షన్నర కోట్లు అన్నాడు. నిన్న సియోల్‌కు నేతలను పంపాడు. వాళ్ళు ఎంత చెప్తారో మరి. రేవంత్ ముందు మంత్రులను మూసీ పరివాహక ప్రాంతాల్లో తిరగమను. అలా వెళ్తే ప్రజలు వాళ్ళను గంప కింద కుమ్ముతారనే భయం రేవంత్‌కు ఉంది. రేవంత్ మొన్న మూసీ సుందరీకరణ అని ఒకసారి అంటాడు. పునరుజ్జీవనం అని ఒకసారి అంటాడు. ఏంటో ఆయనకే క్లారిటీ లేదు. లక్షన్నర ఖర్చు అన్నాడు. మళ్ళీ నేను అనలేదు అంటున్నాడు. మూసీ ప్రక్షాళన పేదల కోసం కాదు. ఇదంతా కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా అల్లుడి కోసమే. బీఆర్ఎస్ నేతలకు దీనిపై మాట్లాడే హక్కు లేదు.. వారిది నోరా మోరా అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆరు గ్యారెంటీలను డ్రైవర్ట్ చేసేందుకే హైడ్రా, మూసీ అంటూ డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఒక డ్రామా కంపెనీ అని ఆ పార్టీలో ఎవరికీ వారు సీఎంలంటూ సెటైర్ విసిరారు. సబర్మతి ఖర్చు రూ.7 వేల కోట్లు అని, నమామి గంగ ఖర్చు రూ.40 వేల కోట్లు అయితే మూసీకి లక్షన్నర కోట్లా అని ప్రశ్నించారు. ఒక్క కిలోమీటర్‌కు 2 వేల కోట్లా అని నిలదీశారు. ఇంతకంటే కాస్ట్‌లీ ప్రాజెక్టు.. కాస్ట్ లీ స్కామ్ ప్రపంచంలో లేదన్నారు. దోషులు ప్రజలు కాదు. అక్రమంగా కూల్చుతున్న ప్రభుత్వమే దోషి అని అన్నారు. మాకు కేసులు, లాఠీలు కొత్త కాదు. ఎన్ని జైళ్లు కట్టుకుంటావో కట్టుకో రేవంత్. మేము కొట్లాడేందుకు సిద్ధం. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు రోడ్లపై తిరగకుండా చేస్తాం. మీ అల్లుడికి పైసలు కావాలంటే కాంగ్రెస్ నేతలు దోచుకున్న వాటిలో నుంచి ఇవ్వండి. పేదల వద్ద నుంచి లాక్కుంటామంటే ఊరుకోం అంటూ బండి సంజయ్ హెచ్చరించారు. రేవంత్ లంకె బిందెలు ఖాళీగా ఉన్నాయని చెప్పావు కదా ఆ లంకె బిందెలు మూసీలో ఉన్నాయా అంటూ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. బీజేపీ మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే ఆ ఇండ్లకు అనుమతి ఇచ్చారని, ఇప్పుడు ఎలా అక్రమమయ్యాయో రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణను ఏటీఎంలాగా మార్చుకోవాలనుకుంటున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమీషన్లు, అక్రమ సంపాదన కోసం పేదల ఇండ్లను కూలిస్తే ఉరుకోబోమన్నారు. మాకు లండన్, సియోల్ అక్కర్లేదు. మాకు మా హైదరాబాద్ లాగానే ఉంచండి చాలు. గతంలో కేసీఆర్ ఇస్తాంబుల్ లాగా మారుస్తామని చెప్పారు. ఇప్పుడు మీరు లండన్, సియోల్ అంటున్నారు. రేవంత్ సర్కార్‌కు పేదల భూములే కనిపిస్తున్నాయా ఎంఐఎం నేతలవి కనిపించడం లేదా. పేదలవి కూల్చి, ఎంఐఎం నేతలవి ఎందుకు కూల్చడం లేదు. డీపీఆర్.. లేకుండా ఎలా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు.. ఎలా కూలుస్తున్నారు. పేదల ఇండ్లు కూలిస్తే ఊరుకునేది లేదని ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

తల్లిపై కేసు వేసిన దుర్మార్గుడు జగన్

మొదటి పేజీ తరువాయి...

ఎప్పుడూ ఆడపిల్ల కదా అని చిన్న చేసో, తక్కువ చేసో చూడలేదు. నాన్న బతికి ఉన్నన్ని రోజులూ ఒకే మాట అనేవారు. 'నా' నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ నాకు సమానం. వైఎస్సార్ బతికి ఉండగా స్థాపించిన అన్ని కుటుంబ వ్యాపారాల్లో నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ కూ సమాన వాటా ఉండాలి. రాజశేఖర్ రెడ్డి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలే. అవి జగన్ మోహన్ రెడ్డి సొంతం కాదు. ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ 'గార్డియన్' మాత్రమే. అన్ని వ్యాపారాలు నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచి పెట్టాల్సిన బాధ్యత ఆయనదే. ఇది రాజశేఖర్ రెడ్డి మ్యాండేట్. వైఎస్సార్ ఈ ఉద్దేశం ఆయన బిడ్డలమైన మాకు, ఆయన భార్యకు, కేవీపీ రామచంద్రరావు, వైవీ సుబ్బారెడ్డి, విజయ సాయిరెడ్డి సహా సన్నిహితులందరికీ స్పష్టంగా తెలుసు. నాన్న బతికి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాల్లో సరస్వతి, భారతి సిమెంట్స్, సాక్షి మీడియా, క్లాసిక్ రియాలిటీ, యలహంక ప్రాపర్టీ, ఇలాంటివి ఏమైనా నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ కు సమాన వాటా ఉండాలన్నది వైఎస్ఆర్ మ్యాండేట్. ఒక్క సండూర్ మినహా రాజశేఖర్ రెడ్డి బతికున్నంత వరకు ఏ ఒక్క ఆస్తి పంపకం కూడా జరగలేదు. వైఎస్సార్ హఠాత్తుగా మరణించారు. తర్వాత కూడా ఏ ఆస్తి పంపకాలు జరగలేదు. ఈరోజు వరకు నాకు న్యాయంగా రావాల్సిన ఒక్క ఆస్తి కూడా నా చేతుల్లో లేదు. స్వార్జితం అని జగన్ మోహన్ రెడ్డి చెబుతున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే. రాజశేఖర్ రెడ్డి బతికి ఉన్నప్పుడే ఆస్తులు పంపిణీ చేశారనేది అవాస్తవం. ఈరోజు సాక్షిలో చూపినట్లుగా మా తాతల ఆస్తి చిన్నప్పుడే నా పేరు మీద పెట్టినంత మాత్రాన, అది నాన్న నాకు పంచిన ఆస్తి కాదు. ఇతరులతో ఒక వ్యాపారంలో చిన్న భాగం నా పేరు మీద పెడితే అది ఆస్తి పంచి ఇచ్చినట్లు కాదు. ఆస్తి పంచడం అంటే ఇవిగో ఈ ఆస్తులు.. నీకు ఇక ఇంతే అని మా నాన్న నాకు చెప్పి ఉంటే అది ఆస్తి పంచేయడమంటే..! నేను జగన్ మోహన్ రెడ్డి ఆస్తుల్లో వాటా అడుగుతున్నాను అనేది హాస్యాస్పదం. ఇవన్నీ కుటుంబ ఆస్తులు కనుక రాజశేఖర్ రెడ్డి నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచాలి అనుకున్నారు. కాబట్టే ఈ రోజు వరకు వీటి గురించి మాట్లాడుతున్నాం. నాకంటూ వ్యక్తిగతంగా ఈ ఆస్తులపై మోజు లేదు. వీళ్లు పెట్టిన హింసలకు ఈ ఆస్తులు కావాలనే కోరిక కూడా లేదు. కేవలం నా బిడ్డలకు ఈ ఆస్తులు చెందాలి అనేది రాజశేఖర్ రెడ్డి అభిమతం గనుక ఈ రోజు వరకు కూడా అమ్మైనా, నేనైనా తపన పడుతున్నాం. ఇప్పటికీ అమ్మ వెయ్యి సార్లు వీళ్లను అడిగి ఉంటుంది. వందల కొద్దీ లేఖలు రాసి ఉంటుంది. అయినా నా బిడ్డలకు చెందాల్సిన ఆస్తిలో ఒక్కటి కూడా ఇవ్వలేదు. రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత 10 ఏళ్లు జగన్ ఇబ్బందులు పడితే, అవి నా ఇబ్బందులు అనుకొని.. నా శక్తికి మించిన సాయం చేశాను. తోడబుట్టిన వాడికోసం నా బిడ్డలను సైతం పక్కనపెట్టి ఆయన్ను, ఆయన పార్టీని ఏ స్వార్థం లేకుండా నా భుజాల మీద మోశాను. ఆ 10 ఏళ్లు నా అవసరం ఉంది అనుకున్నారో ఏమో నన్ను బాగానే చూశారు. పెద్ద కూతురు అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఊహించినట్లుగానే గ్రాండ్ చిల్డ్రన్ నలుగురు సమానం అన్నట్లుగానే వ్యవహరించారు. ఆ 10 ఏళ్లలో రూ. 200 కోట్లు ఇచ్చామని చెప్తున్నది ఇందులో భాగంగానే. ఆ 10 ఏళ్లు నా బిడ్డలకు సమాన వాటా ఉందని గుర్తిస్తూ కంపెనీలోని డివిడెండ్‌లో సగం వాటా నాకు ఇవ్వడమే ఈ రూ. 200 కోట్లు. వాళ్లు చేసింది ఉపకారం కాదు. ప్రేమతో ఇచ్చింది అంతకంటే కాదు. నాకు సమాన వాటా ఉంది కాబట్టి డివిడెండ్‌లో సగం వాటా ఇచ్చారు. అది కూడా అప్పుగా చూపించమన్నారు. సీఎం కాగానే జగన్ గుర్తుపట్టలేనంతగా మారిపోయారు. నాపై చిన్నచూపే కాదు. సీఎం కాగానే విడిపోదామని ప్రతిపాదించారు. విడిపోవద్దని అమ్మ, నేను చెప్పాం. ఆస్తులు పంచుకుందామని విజయవాడకు రమ్మన్నారు. భారతి సిమెంట్స్, సాక్షిలో ఎక్కువ వాటా కావాలని అడిగారు. 60 శాతం తీసుకుంటా 40 శాతం ఇస్తా అని జగన్ ప్రతిపాదించారు. ఆ తర్వాత అరగంటలో ఆస్తుల వాటా తేలిపోయింది. కొద్ది వారాల్లోనే ఎంవోయూ కూడా తయారైంది. నాకు రావాల్సిన వాటా ఇచ్చారు తప్పితే ప్రేమాభిమానాలతో కాదు. 2021లో నేను రాజకీయాల్లో అడుగుపెట్టా. జగన్‌కు ఇష్టం లేకుండా వచ్చానని కోపమొచ్చింది. రాజకీయాల్లో నన్ను అణచి వేసేందుకు ఆయన చేయని ప్రయత్నం లేదు. ఆంధ్రాలో కాంగ్రెస్ తరఫున ప్రచారం చేస్తే అవమానించారు. సోషల్ మీడియాలో నాపై వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. నన్నే కాదు.. వివేకాపైనా సాక్షి మీడియాలో అసభ్యకరంగా ప్రచురించారు. ఎన్నికల్లో ఓటమికి నేనే కారణమని బలంగా నమ్మారు. విరోధం వద్దు మాట్లాడుకుందామని బంధువులను పంపారు. జగన్, భారతి, అవినాష్‌కు వ్యతిరేకంగా మాట్లాడొద్దని షరతు పెట్టారు. బంధువులు ఎంత ఒత్తిడి చేసినా ఆ షరతులకు నేను ఒప్పుకోలేదు. అదే కోపంతో మళ్లీ నాతో పాటు అమ్మపై ఎన్‌సీఎల్‌టీలో కేసు వేశారు. మేం మోసం చేసి షేర్లు తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రజల్లో అమ్మపై కేసు వేసిన దుర్మార్గుడనే పేరు వస్తుందని మాట మార్చారు. జగన్ బెయిల్ రద్దుకు కుట్ర చేస్తున్నామనే అభియోగం మోపారు. నిజానికి బెయిల్ రద్దు కాదు ఎందుకంటే సరస్వతి షేర్స్ అటాచ్ కాలేదు. కంపెనీల్లో ఈడీ అటాచ్ చేసింది షేర్లను కాదు రూ.32కోట్ల విలువైన భూములనే షేర్ల బదిలీకి, ఆయన బెయిల్ రద్దుకు ఎలాంటి సంబంధం లేదు. సొంత తల్లిని కోర్టుకు ఈడ్చడం.. ఆ తల్లికి ఎంత అవమానం అమ్మను బాధపెట్టొద్దని, అన్యాయంగా మాపై కేసు వేసిన సంగతి బయటపెట్టలేదు. కానీ కేసు వేసిన నెల రోజులకు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీని వెనుక జగన్ కారణమని ఎందుకు అనుకోకూడదు. నేను జగన్‌కు లేఖ రాస్తే, అది తెదేపా సోషల్ మీడియా ఖాతాలో పోస్టయితే నాకేంటి సంబంధం నేను కానీ, నా మనుషులు కానీ బయటపెట్టలేదని బ్కెబిల్‌పై ప్రమాణం చేస్తా. చంద్రబాబు చేతిలో బాణం కావాల్సిన అవసరం వైఎస్సార్ బిడ్డకు లేదు. జగన్ ఎవరి కొంగు చాటున ఉండి ఇదంతా చేస్తున్నారో అందరికీ తెలుసు. ఆస్తి, అధికారం కోసం ఇదంతా చేస్తున్నారని ప్రజలంతా గమనిస్తున్నారు. నా గురించి తెలియాలనే వాస్తవాలను మీ ముందు ఉంచుతున్నా. నేను మోసం చేసినట్లు, ఆస్తి కోసం అత్యాశ పడినట్లు భావించవద్దనే ఈ లేఖ రాశా. ఎంవోయూ నా చేతుల్లో ఐదేళ్లున్నా ఒక్క ఆస్తి కూడా ఇవ్వలేదు. ఏ ఒక్క మీడియా, కోర్టుకు ఎంవోయూ విషయాన్ని నేను బయటపెట్టలేదు. ఆర్థికంగా ఇబ్బంది పడినా కుటుంబ గౌరవం కోసం ఎంవోయూను బయటపెట్టలేదు. వైఎస్సార్ అభిమానులను మానసిక క్షోభకు గురిచేసిందెవరో మీకు తెలుసు. కుటుంబ బంధం, స్నేహబంధంతో మనుషులు ఒక్కటవుతారు. 'వైఎస్సార్ బంధం' ఏర్పరచుకున్న ప్రతి వైఎస్సార్ బంధువుకి వివరణ ఇస్తున్నా. అమ్మను, నన్ను తప్పుగా అర్థం చేసుకోవద్దనే వాస్తవాలు చెబుతున్నా'అని షర్మిల లేఖలో పేర్కొన్నారు.

మంత్రి కొండాకు కోర్టు మొట్టికాయ

హైదరాబాద్ అక్టోబర్ 25(నిఘా న్యూస్): మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు మొట్టికాయలు వేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువునష్టం కేసులో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని మండిపడిరది. ఓ బాధ్యత కలిగిన మహిళా మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయడం ఆశ్చర్యాన్ని కలిగించిదని వ్యాఖ్యానించింది. అలాంటి వ్యాఖ్యలు సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని తెలిపింది. ఆమె వ్యాఖ్యలను మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్, ఫేస్‌బుక్, గూగుల్ పాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని ఆదేశించింది. ఇంకెప్పుడూ కేటీఆర్ గురించి అడ్డగోలు వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టం చేసింది. మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాపై సిటీ సివిల్ కోర్టులో విచారణ జరిగింది. కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను న్యూస్ ఛానళ్లు, యూట్యూబ్, సోషల్ మీడియాలో తొలగించాలని పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను కోర్టు వచ్చే నెల 21కి వాయిదా వేసింది. తన పరువుకు భంగం కలిగేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ ఆమెపై రూ.100కోట్లకు కేటీఆర్ దావా వేసిన విషయం తెలిసిందే. గతంలోనూ కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఈ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించింది. అయినప్పటికీ మంత్రి కొండా సురేఖలో ఎలాంటి మార్పు రాలేదు. తన వ్యక్తిత్వ హననం చేసే విధంగా చేసే ఏ ఆరోపణలను సహించేది లేదని ఇప్పటికే కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకపై తన గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారికి ఆయన ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. కేసులో కోర్టు తాజా కామెంట్లతో కేటీఆర్ కు బలం చేకూరినట్లయింది. కొండా సురేఖపై దాఖలుచేసిన పరువునష్టం దావాలో కేటీఆర్ ప్రజాప్రతినిధుల కోర్టులో తన వాంగ్మూలం ఇచ్చిన విషయం తెలిసిందే. మంత్రి మాట్లాడిన మాటలు కొన్ని చెప్పలేని విధంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తనకు, పార్టీ ప్రతిష్ఠకు గండికొట్టాలనే ఉద్దేశంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. బహిరంగంగా అసభ్య పదజాలాన్ని చదవడం మంచిదికాదని, ఆమె చేసిన వ్యాఖ్యలను పిటిషన్‌

డాక్టర్లు సేవా దృక్పదం కలిగి ఉండాలి

డెంటల్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

కాప్రా, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ లో డా.ఆర్యన్ డెంటల్ హాస్పటల్ ను ఉప్పల్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. దంతాల సంరక్షణ కోసం వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండి మంచి పేరు తెచ్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ శిరీష రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పావని రెడ్డి కాసం మహిపాల్ రెడ్డి వెంకట హరి తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్

మేడ్చల్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): మేడ్చల్ మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయక పోవడం వల్ల వారి సర్టిఫికేట్ కోసం ప్రైవేటు, కార్పొరేట్ యాజమాన్యాలకు డబ్బులు కట్టి వారే తమ సర్టిఫికెట్స్ తీసుకుని వస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి మొదలు పెడితే ఎమ్మెల్యే దాకా జీతాలు మాత్రం ఆగట్లేదు విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్ మాత్రం ఆరు సంవత్సరాలు గడిచిన రావట్లేదు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల వ్యతిరేక ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేస్తా అని చెప్పి హామీలు ఇచ్చి విద్యార్థులను మోసం చేయడానికి ఖండించారు. విద్యార్థుల కష్టాలు అర్థం చేసుకొని ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో విద్యార్థులను రోడ్లపై తీసుకొచ్చి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ప్రతి కార్మికుడికి లేబర్ కార్డు ఇవ్వాలి

ఏఐటియుసి జిల్లా నాయకులు చిరంజీవి

నారాయణఖేడ్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): ఏఐటియుసి జిల్లా నాయకులు చిరంజీవి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం తీసుకు రావాలని కార్మికులకు రోజువారి కూలి చేసుకుంటే పూట గడవని స్థితిలోఉన్న కార్మికులుకు ప్రభుత్వం గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రత్యేక ప్యాకేజీ ప్రభుత్వం ప్రకటించాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ నిధిని పెంచాలని అన్నారు. ప్రత్యేకంగా లేబర్ ఆఫీసర్ ప్రతి కార్మికుడికి లేబర్ కార్డు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న లేబర్ కార్డులు వెంటనే ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా కార్మికులకు కనీసం రోజువారి కూలి వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గోపాల్ సాయిలు లక్ష్మయ్య శ్రీనివాస్ రాములు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి కుటుంబాన్ని ఓదార్చిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, 25 అక్టోబర్ (నిఘా న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గత నాలుగు రోజుల కిందట బౌరంపేట్ వాసులు నాగరాజు దంపతుల 4 సంవత్సరాల కుమార్తె మీద అత్యాచారం గురవడం చాలా బాధాకరం. ఈ సంఘటన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి రాగా శుక్రవారం రెయిన్బో హాస్పిటల్ చేరుకొని పాప కుటుంబాన్ని పరామర్శించి వాళ్లకు మనో ధైర్యం కల్పించి అన్ని విధాలుగా అదుకుంటానని తెలిపారు. అదేవిధంగా నిందితుడికి కఠినంగా శిక్ష పడేలా చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, రాజశేఖర్ రెడ్డి,125 డివిజన్ అధ్యక్షులు ఎం.డిలాయక్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసరావు, గఫ్ఫార్, అబ్బు, రహీం, కలీం, అజయ్, ఆమీర్, నయీమ్, ఖలీల్ రెహమాన్ మహేష్, కాజా తదితరులు పాల్గొన్నారు.

భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షుడిగా నాగేంద్ర చౌదరి

రాజమండ్రి, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): భారతీయ సంస్కృతి సాంప్రదాయం తెలియజేయాలని ఉద్దేశంతో భారతదేశంలో గల స్వామీజీలు పీఠాధిపతులు ప్రముఖులు స్థాపించిన భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా పాలచర్ల నాగేంద్ర చౌదరిని నియమించారు. రాజమండ్రిలో జరిగిన సమావేశంలో భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షుడిగా నియమించి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఈ సంస్థ జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం చాలా ఆనందంగా ఉందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సనాతన ధర్మాన్ని కాపాడి భారతీయ ధర్మ పరిషత్ సంస్కృతి సంప్రదాయాలను అనుసరిస్తూ ముఖ్యంగా గోసంరక్షణ కోసం గోవులను రక్షించి ప్రజలందరూ ధర్మ మార్గంలో నడిచే విధంగా సనాతన ధర్మం పాటించాలని ఇదే ఈ సంస్థ ముఖ్య ఉద్దేశమని మత మార్పిడిలను ప్రోత్సహించకుండా హిందూ ధర్మాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు గోవులను పూజించి రక్షించుకునే విధంగా చర్యలు చేపడతామని నాకు ఈ పదవి ఇచ్చిన గురువులకు పాదాభివందనం తెలియజేసుకుంటున్నానని నాగేంద్ర చౌదరి అన్నారు. మాతోపాటు సనాతన

ధర్మం కోసం గోవులను రక్షించేందుకు పోరాడేవారు మా సంస్థలో చేరి సనాతన ధర్మం కోసం పోరాడవచ్చు. సంస్థలో చేరే వారు ఫోన్ నెంబర్ 8142063333 కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని నాగేంద్ర చౌదరి కోరారు.

పరమేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నెమలి అనిల్

ఉప్పల్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు, నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా జరిగింది. గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు అభిమానులు, పరమేశ్వర్ రెడ్డిని ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో తిరుగులేని నాయకునిగా ఎదిగిన పరమేశ్వర్ రెడ్డి పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్న పరమేశ్వర్ రెడ్డి సేవలు ప్రశంసనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఉప్పల్ నియోజకవర్గానికి పరమేశ్వర్ రెడ్డిని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు మర్చిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో పీజీ సుదర్శన్ బాలరాజ్ గౌడ్ సద్గుణ రావు శ్రీనివాస్ రెడ్డి రాజేష్ శ్రీనివాస్

మహేష్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లయ్య అరెస్టును ఖండించిన నామ

చింతకాని, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): బిఆర్ఎస్ పార్టీ చింతకాని మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య అరెస్ట్ ను బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శుక్రవారం పత్రికలకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బిఆర్ఎస్ నాయకులను తప్పుడు కేసులతో అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని నామ పేర్కొన్నారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా క్రియాశీలక రాజకీయాల్లో ఉన్న పెంట్యాల పుల్లయ్య వారి కుటుంబం మొదటి నుండి ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తున్నారని అటువంటి వారి పై కక్ష సాధింపులో భాగంగా వేధించడం సరి కాదు

అన్నారు.రాజకీయాల్లో అధికారం శాశ్వతం కాదని, ప్రజల హక్కుల కోసం పోరాడే వారిని అరెస్ట్ చేయడం తగదన్నారు.ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం, వాటికి పరిష్కార మార్గాలను సూచించడం ప్రజాస్వామ్య హక్కు అని నామ స్పష్టం చేశారు. ఈ హక్కులను అడ్డుకోవడం, నాయకులను అరెస్ట్ చేయడం ప్రజా హక్కులను హరించడమేనని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ తీరును ప్రశ్నించడం, ప్రజల గొంతుకగా నిలవడం ఒక రాజకీయ పార్టీగా బిఆర్ఎస్ నేతల కర్తవ్యం అని వివరించారు. పెంట్యాల పుల్లయ్యపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని నామ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బిజెపి 20వేల సభ్యత్వాన్ని పూర్తి చేసిన కంబాల

- బిజెపి ఓ ఆర్ జి జనరల్ సెక్రటరీ

మధుకర్ తో రామసేన అధ్యక్షుడి భేటీ

గోకవరం, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): భారతీయ జనతా పార్టీ ఓ ఆర్ జీ జనరల్ సెక్రటరీ మధుకర్ తో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు భేటీ అయ్యారు. శుక్రవారం విజయవాడలోని పార్లమెంట్ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో భేటీలో భాగంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తాను చేసిన పలు సేవ కార్యక్రమలు ఆయనకు వివరించారు. అంతే కాకుండా నేటితో తాను చేపట్టిన బిజెపి సభ్యత్వాలు 20 వేలకు చేరాయని ఆయన తెలిపారు. బిజెపి ఓ ఆర్ జి జనరల్ సెక్రటరీ మధుకర్ కంబాల శ్రీనివాసరావును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిజెపి పార్టీ మరింత బలపడడానికి, రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సేవలు పార్టీకి ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, కట్టా నూకేశ్వర విజయ కళ్యాణ్, దేవిపట్నం మండల బిజెపి నాయకులు కుండ్ల సాయి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ డైట్ కళాశాల మూసివేసే కుట్ర

- కళాశాలలో ప్రవేశానికి వెబ్ కౌన్సిలింగ్ ప్రారంభించాలి
- లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్ రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): 60 సంవత్స రాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న హైదరాబాద్ నేరెడ్ మెట్ డైట్ కళాశాలకు వెబ్ ఆప్షన్ కల్పించకుండా కళాశాలను మూసివేసే కుట్ర జరుగుతుందని రాష్ట్ర గెస్ట్ లెక్చరర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కస్తూరి రవీందర్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థలు, ప్రైవేట్ కళాశాలల్లో డిప్లొమా ఇన్ ఎలమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సులో ప్రవేశానికి గత జులై 10వ తేదీన డిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. అయితే ఈ నెల 23 వ తేది నుండి వెబ్ కౌన్సెలింగ్ కై కన్వీనర్ ప్రకటించిన ఆనుమతి పొందిన కళాశాలల జాబితాలో 9 జిల్లాలకు చెందిన 9 ప్రభుత్వ డైట్ ప్రైవేట్ కళాశాలల పేర్లు మాత్రమే ఉన్నాయి. కాగా హైదరాబాద్ నేరెడ్ మెట్ కు చెందిన ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ పేరు లేకపోవడం మరీ దారుణమని, ఏ ఒక్క ప్రైవేట్ కళాశాల పేరు కూడ లేదని పేర్కొన్నారు. గత 60 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న హైదరాబాద్ నేరెడ్ మెట్ ఉపాధ్యాయ శిక్షణా సంస్థను ప్రభుత్వం తన రాజకీయ లబ్ది కోసం మూసివేసే కుట్ర చేస్తున్నట్లు తెలుస్తుంది అన్నారు. ఈ చర్య వల్ల ఉపాధ్యాయ విద్య పట్ల ప్రభుత్వ వైఖరి స్పష్టమ వుతుందన్నారు. ఈ సంస్థలో డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ కోర్స్ మొదటి సంవత్సరంలో తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మీడియంలో 50 సీట్ల చొప్పున మొత్తం 150 సీట్లున్నాయి.

హైదరాబాద్ రాష్ట్ర రాజధాని కావడంతో, ప్రధానంగా ఓల్డ్ సిటీకి చెందిన ముస్లిం మైనారిటీ, బీసీ, ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందిన, ఇతర జిల్లాలకు చెందిన విద్యార్థులు మెరుగైన విద్యావకాశాల కోసం డైట్ పై ఆధారపడతారు. ఈ కారణంగా వికారాబాద్, మహబూబ్ నగర్ లాంటి ఇతర జిల్లాలకు వెళ్ల వలసిరావడం వలన అనేక సమస్య ఎదుర్కొవలసి వస్తుంది. ఇప్పటి కైనా ప్రభుత్వం జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణా విద్యా కమిషన్, ప్రొఫెసర్ కోదండరామ్, విద్యావేత్తలు, సంబంధిత పాఠ శాల విద్యాధికారులు వెంటనే స్పందించి అభ్యర్థులకు వెబ్ ఆప్షన్ ద్వారా ఈ కళాశాలను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించాలని రాష్ట్ర గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కస్తూరి రవీందర్, ఉపాధ్యక్షుడు జహీరుద్దీన్ ప్రభుత్వాన్ని కోరారు.

ఓయూ వీసీని కలిసిన ఎమ్మెల్యే

ఉప్పల్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): ప్రతిష్టాత్మక వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ)నూతన వీసీ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ ఎం.కుమార్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి ,గంధం నాగేశ్వర్ రావు, కాలేరు జై నవీన్, సాయి జైన్ శేఖర్, కైలాసపతి గౌడ్, సిహెచ్ లక్ష్మీనారాయణ, కంచర్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

మల్లాపూర్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోయలకొండ రాజేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మల్లాపూర్ డివిజన్ ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన పండ్ల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని రోగులకు పండ్లని పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బాతరాజు రాహుల్ శ్రీనివాస్ యాదవ్ యాసీన్ సూరజ్ సందీప్ రెడ్డి, ప్రసాద్ హరీష్ సాయి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ

నిజాంపేట్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): సంగారెడ్డి జిల్లాలో శు క్రవారం (డీసీఎంస్) వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ మన్నె కృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం తేమ శాతం 16 లేదా 17 శాతం మ్యాచ్ ర్ వచ్చే విధంగా వడ్లు ఎండబెట్టాలని రైతులకు సూచించారు. అలాగే దొడ్డు వడ్లకు కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాల్ కి 2320 రూపాయలు, సన్న వడ్లకు క్వింటాల్ కు 2320 రూ ం బోనస్ 500 రూపాయలు మొత్తం కలిపి 2820 రూపాయలని పేర్కొన్నారు. రైతులకు కొనుగోలు సెంటర్ లో తూకం దగ్గర ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనార్దన్ రెడ్డి మాజీ తాజా సర్పంచ్ భూమేష్ మాజీ సర్పంచ్ సాయిలు డీసీఎంఎస్ అధికారి స్వప్న శ్రీకాంత్ పంచాయతీ సెక్రెటరీ విఠల్ నరేష్ కుమార్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి ప్రత్యేక గ్రీవెన్స్

జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి

శ్రీకాకుళం, అక్టోబరు 25 (నిఘా న్యూస్): పోలీసు సిబ్బంది ప్రతిఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎచ్చెర్ల జిల్లా ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో నిర్వహించిన పోలీస్ పరేడ్ కు జిల్లా ఎస్పీ హాజరయ్యారు.ఈ క్రమంలో ముందుగా ఆర్మడ్ సిబ్బంది జిల్లా ఎస్పీకి గౌరవ వందన సమర్పించారు. అనంతరం పరేడ్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, ప్రతిరోజు కొంత సమయాన్ని వ్యాయమ్యానికి కేటాయించి మానసిక,శారీరకంగా దృఢంగా ఉండాలని అలాంటప్పుడే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఆర్ఐ కె.నర్సింగరావు,ఎస్ఐ లు ఏ.ఆర్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

లిమ్రా కార్ షోరూంలో అగ్నిప్రమాదం

తొమ్మిది విలువైన కార్ల ధ్వంసం

తూప్రాన్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని లిమ్రా కార్ల షోరూం అర్ధరాత్రి ఒకటిన్నర గంటల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ గురైంది, ఈ అగ్ని ప్రమాదంలో తొమ్మిది కార్లు ధ్వంసం అయ్యాయి. భారీగా మంటలు చెలరేగడంతో సమీప ప్రాంతాల వారు గమనించి అగ్నిమాక మాపక కేంద్రాలకు ఫోన్ చేయడం ద్వారా రామాయంపేట నుండి ఒకటి నరసాపూర్ నుండి ఒకటి అగ్నిమాపక యంత్రాలు వచ్చి మంటలను చల్లార్చాయి. ఫైర్ స్టేషన్ ఉన్నత అధికారులు పూర్తి పరిశీలన చేసి ధ్వంసమైన కార్ల విలువ 25 లక్షల వరకు నష్ట పరిహారం జరిగిందని తెలిపారు.

ఏకపక్షంగా ఇందిరమ్మ కమిటీలు

- ఇందిరమ్మ కమిటీల ఎంపికలో గ్రామ అధ్యక్షుడి నియంతృత్వ వైఖరి
- కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కోటేశ్వరరావు

మధిర, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): ఇందిరమ్మ కమిటీ ఏర్పాటులో మున్సిపాలిటీ పరిధి ఇల్లందుల పాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామినేని రామనాథం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సామినేని రామనాథం వైఖరి మార్చుకోవాలని లేదంటే పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. పార్టీ శ్రేణుల మనోభావాలను పట్టించుకోకుండా బిఆర్ఎస్ కి కోవర్ట్ గా వ్యవహరిస్తున్నారని దీనిపై కాంగ్రెస్ మండల నాయకత్వం ఆలోచన చేయాలని కోరారు. సామినేని రామనాథం వ్యవహారం తీరు చూస్తే ఇందిరమ్మ ఇల్లు అర్హులైన సామాన్యులకు దక్కే అవకాశం లేనట్టుగా కనిపిస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ చీరలు బాగాలేదన్నందుకు ఇల్లందుల పాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తల పై కేసులు పెట్టి ఐదేళ్లపాటు కోర్టు చుట్టూ తిప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న మహిళలకు ఇందిరమ్మ కమిటీల్లో చోటు దక్కకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే మండల నాయకత్వం కమిటీలు విషయమై పునరాలోచన చేయాలని ఆయన కోరారు.

మూసారాంబాగ్ లో బిజెపి నేతలకు చేదు అనుభవం



మలక్ పేట్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): మలక్ పేట్ లోని మూసరాంబాగ్ లో మూసి పరివాహక ప్రాంతాల్లో పర్యటించిన బిజెపి నేతలకు ఎదురైంది. మూసారాంబాగ్ లో పర్యటిస్తున్న సమయంలో వారు స్థానికులతో ముచ్చటించారు. కాగా పలువురు మహిళలు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఎంఐఎం అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్ని సమస్యలను పరిష్కరిస్తారని, మీరు జోక్యం చేసుకునే అవసరం లేదని తేల్చి చెప్పేశారు. దీంతో చేసేది లేక బీజేపీ నేతలు అక్కడి నుండి వెళ్లి పోయారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మేడిపల్లి, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): శాఖపరమైన పరమత్తులు కారణంగా 33/11కేవీ ప్రతాప్ సింగారం సబ్ స్టేషన్ కొత్త ఫీడర్ 33కేవీ లైన్ వర్క్ నుండి వెలువడే 11కేవీ కాచవాని సింగారం ఫీడర్ కారణంగా ఈనెల 26వ తేదీ శనివారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పిర్జాదిగూడ ఏ ఈ ఆర్ సత్యనారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో ముత్వెల్లిగూడ,హిల్స్ వ్యూ కాలనీ,డ్రీమ్ హోమ్స్ కాలనీ, శ్రీదా హోమ్స్, దేవిశ్రీ హోమ్స్, మహేశ్వరి కాలనీ, కాచవాని సింగారం,ఆర్టిసి కాలనీ, బృందావన్ కాలనీ,క్రాంతిదీప కాలనీ, మొదలగు కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని పిర్జాదిగూడ ఏ ఈ ఆర్.సత్యనారాయణరెడ్డి తెలిపారు.

మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైని ఐఏఎస్ లు

తూప్రాన్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో ట్రైనీ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్లు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఇందులో భాగంగా మున్సిపల్ చైర్మన్ మామిళ్ళ జ్యోతికృష్ణ వైస్ చైర్మన్ సంద్యాల శ్రీనివాస్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బందితో పరిచయాన్ని వేదికను ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం 5 టీములుగా ఏర్పడి 1.టీం సానిటేషన్ స్వచ్ఛభారత్ ఆక్టివిటీస్ డోర్ టు డోర్ కలెక్షన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఆక్టివిటీస్ ఓడిఎఫ్. జిఎఫ్సి కి సంబంధించిన వివరాల పై ఆరా తీసారు, 2వ. కార్యాలయం లోని ఇన్వర్డ్, అవుట్ వర్డ్ యాక్టివిటీస్ మరియు బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ల మెప్మా యాక్టివిటీస్ వివరాలను తెలుసుకోవడం జరిగింది. 3వ టీం పాఠశాలలను సందర్శించి నాణ్యతల పూర్తి సమాచారాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ ఐపీఎస్ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తే సహించేది లేదు

పవన్ పై మరోతి విమర్శలను తిప్పికొట్టిన మణిరత్నం

గోకవరం, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత మరోతి శివ గణేష్ కు లేదని గోకవరం మండల జనసేన పార్టీ నాయకులు ఉంగరాల మణిరత్నం అన్నారు.అస్సాగో పరిశ్రమ బాధితులకు అండగా జగ్గంపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్, సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షలో భాగంగా శివ గణేష్ మాట్లాడుతూ పవన్ పై పలు విమర్శలు చేయడం జరిగిందని, ఆయన చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నానని మణిరత్నం అన్నారు. ఈ సందర్భంగా మరోతి శివ గణేష్ పవన్ పై చేసిన విమర్శలను ఆయన తిప్పి కొట్టారు. అసలు ఆ పరిశ్రమ వల్ల కలిగే నష్టాన్ని, సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ దృష్టికి ఎవరైనా తీసుకువెళ్లారా.. అని ఆయన ప్రశ్నించారు. సమస్యను పవన్ దృష్టికి తీసుకు వెళ్లకుండానే ఆయన స్పందించడం లేదని, ఎమ్మెల్యే ఎంపీలను పరిశ్రమ వద్దకు రాకుండా పవన్ ఆపుతున్నారని ఎలా అంటారని విమర్శకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ దృష్టికి ఏ సమస్య వచ్చిన తక్షణమే ఆ సమస్యను పరిష్కరిస్తున్నారని,అసలు సమస్య మనం పవన్ దృష్టికి తీసుకు వెళ్లకుండానే ఆయన న్యాయం చేయట్లేదనడం ఎంతవరకు సమంజసమన్నారు.గతంలో ఇథనాల్ పరిశ్రమ నిర్మించక ముందు అఖిలపక్ష సమావేశం జరిపి,అందరూ జేఏసీగా ఏర్పడి పోరాడినప్పుడు జనసేన పార్టీ ముందు వరుసలో ఉందన్నారు. అప్పుడు జనసేన గోకవరం మండల అధ్యక్షుడిగా ఉంగరాల, జన సైనికులు పరిశ్రమకు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడిన విషయాన్ని ఆయన గుర్తు తెచ్చుకోవాలన్నారు. ప్రజల కోసం మీరు చేసే పోరాటానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని, మా నాయకుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ ను విమర్శిస్తే మాత్రం ఊరుకునేది లేదని ఈ సందర్భంగా ఉంగరాల మణిరత్నం తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ

మల్లాపూర్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): మల్లాపూర్ 5 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర రెడ్డి జన్మదిన సందర్భంగా మల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 800 మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోయిగుర బాలరాజు,వైస్ ప్రెసిడెంట్ జానీ బాయ్ సెక్రెటరీ ఉపేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మనోహర్, మైనార్టీ ప్రెసిడెంట్ ఫస్యుద్దీన్, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ మహేష్ నాయక్, సద్గుణ రావు (స్టేట్ జనరల్ సెక్రెటరీ సేవాదళ్) డివిజన్ మహిళా అధ్యక్షురాలు శైలజ, జనరల్ సెక్రెటరీ ఇంతియాజ్ బేగం, వర్కింగ్ ప్రెసిడెంట్ లావణ్య, జాయింట్ సెక్రటరీ సునీత, స్వర్ణ, ఇస్రాత్, సీనియర్ నాయకులు బొంగోని ఉమేష్ గౌడ్, దంతూరి రాజు, మత్తాల బాలరాజ్, నెమలి అనిల్, జమీల బేగం, మెరుపుల బాల్ రాజ్, పీజీ సుదర్శన్, ప్రభాకర్ రెడ్డి, పర్వతాలు, బెల్లం గట్టయ్య, వర్మ, బాలకృష్ణ, నాగ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు గడ్డం వినీష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, ప్రణీత్ జనరల్ సెక్రెటరీ అఖిల్ మని,సత్యం తదితరులు పాల్గొన్నారు.

బాధిత రైతుకు 16 లక్షల నష్టపరిహారం

చెక్కు అందజేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

జిన్నారం, అక్టోబర్ 24 (నిఘా న్యూస్): కాలుష్య జలాలు తాగి రైతుకు సంబంధించిన మూగజీవాలు మృతి చెందిన సంఘటనలో బాధితుడికి ఎమ్మెల్యే జిఎంఆర్ అండగా నిలిచారు. పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి నష్టపరిహారం అందించారు. వివరాల్లోకి వెళ్తే జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామ పరిధిలోని కిష్టాయపల్లి గ్రామానికి చెందిన బాశెట్టి సాయికుమార్ అనే రైతుకు సంబంధించిన 18 మూగజీవాలు ఇటీవల గ్రామ పరిధిలోని కుంటలో కాలుష్య జలాలు తాగి మృతి చెందాయి. ఈ అంశంపై స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి, బాధితుడికి నష్టపరిహారం అందించాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా స్థానిక మోడరన్ ఫ్యాక్టరీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 16 లక్షల రూపాయల నష్టపరిహారం అందించేందుకు అంగీకరించారు. శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో రైతు సాయికుమార్ కి పదహారు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలుష్యకారక పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని పిసిబి ఉన్నత అధికారులకు ఇటీవల సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మాజీ సర్పంచ్ ప్రకాష్ చారి, పరిశ్రమల సమాఖ్య ప్రతినిధి మూర్తి, స్థానికులు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘాల అధ్యక్షులను అభినందించిన బన్నాల

చిలుకానగర్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): చిల్కానగర్ డివిజన్లోని మల్లికార్జున్ నగర్ కాలనీలో అశోక్ చారి, బీరప్ప గడ్డలో కొక్కొండ జగన్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. మల్లికార్జున్ నగర్ కాలనీలో అశోక్ చారి ఎన్నికల ప్రక్రియ సీక్రెట్ బ్యాలెట్ ఓట్ ద్వారా ప్రత్యర్థి అభ్యర్థి స్వామి యాదవ్ పై 11 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది. అదేవిధంగా బీరప్ప గడ్డ కాలనీలో కొక్కొండ జగన్ ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. శుక్రవారం రెండు కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు వారి నూతన కమిటీతో పాటు కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ గీతను కలిశారు. ఈ సందర్భంగా ఆమె ఇరు కాలనీల అధ్యక్షులను వారి కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలుపుతూ కాలనీలోని సమస్యలను కార్పొరేటర్, ఎమ్మెల్యే దృష్టికి తెచ్చి పరిష్కరించే దిశగా పనిచేయాలని, కాలనీలోని సభ్యులకు అందుబాటులో ఉంటూ కాలనీలోని సమస్యలను పరిష్కరించుకునే దిశగా ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, మల్లికార్జున్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ చారి, ప్రధాన కార్యదర్శి పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షులు సుందర్, ఉపేందర్, కార్యదర్శి పాండు, కోశాధికారి ప్రసాద్ చారి కార్యవర్గ సభ్యులు, బీరప్ప గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొక్కొండ జగన్, ప్రధాన కార్యదర్శి పిట్టల రామచందర్, ఉపాధ్యక్షులు నర్సింగ్ పసుపు, జాయింట్ సెక్రెటరీ గణేష్, కోశాధికారి మార్కా శీను, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాంగిర్ లీగల్ అడ్వైజర్ జగన్,సాలమన్,సత్యనారాయణ, యాదయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన గూడెం

పటాన్ చెరు, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): రైతు సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం ముత్తంగి, పటాన్ చెరు పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సహకార సంఘాల ఆవరణలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో సన్న వడ్లకు మద్దతు ధరకు అదనంగా 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఏవన్ గ్రేడ్ క్వింటాలుకు 2320, సన్న వడ్లకు క్వింటాలకు 2820 రూపాయలు మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా 10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు రాఘవేంద్రారెడ్డి, బిక్షపతి, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, డైరెక్టర్లు, అధికారులు, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్ ను కలసిన కార్పొరేటర్ బద్దం

గడ్డి అన్నారం, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): గడ్డి అన్నారం దివిజన్ బీజేపీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ ను కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులు, సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. పెండింగ్ పనుల ను త్వరగా ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని కోరారు.సమస్యల పరిష్కారానికి తగు ఆదేశాలు జారీ చేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రామంతపూర్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): శాఖపరమైన మరమ్మత్తులు, లైన్ మైంటైన్స్ కారణంగా ఈనెల 26వ తేదీ శనివారం 11 కెవి పిఎస్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు రామంతపూర్ విద్యుత్ శాఖ ఏఏఈ.ఎస్. రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో గుప్తా గార్డెన్ శ్రీనివాసపురం పిఎస్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే 11 కెవి విశాల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. ఆ సమయంలో విశాల్ బిల్డింగ్ ఏరియా, సాయి గార్డెన్, గణేష్ నగర్, దూరదర్శన్ క్వార్టర్స్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో విజ్ఞప్తి చేశారు.

మే ఫ్లవర్ పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి

మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

మల్లాపూర్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మేఫ్లవర్ పార్కులో ఓపెన్ జీన్ ఏర్పాటుకు కృషి చేస్తానని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. శుక్రవారం మే ఫ్లవర్ అపార్ట్మెంట్ ను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓపెన్ జిమ్ తో పాటు కాలనీ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మే ఫ్లవర్ వాసులు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు, వేణునాథ్, కృష్ణ, మారుతి రావు, శ్రీరామ్ రెడ్డి, సురేష్ రాంప్రసాద్, కృష్ణమోహన్ కిషోర్, ఎం.ఎన్.రావు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సల్ కరాటే అకాడమీలో పోటీలు

మేడ్చల్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ సంబంధించిన కరాటే పోటీలు మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్ లో ఉన్న యూనివర్సల్ 369 కరాటే అకాడమీ ఫౌండర్ జి.సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ జి ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెక్రెటరీ కృష్ణయ్య, పిడి ప్రసన్న కుమారి, సీనియర్ కరాటే మాస్టర్ విజయ్ కుమార్, రాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి సుమారు 150 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగిందని వీరిలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో కూడా బంగారు పథకాలు సాధించి జాతీయ స్థాయికి వెళ్లాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కి మంచి పేరు తీసుకు రావాలని కోరారు.

నేడు పోలీసుల రక్తదానం శిబిరం

చందుర్తి, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): చందుర్తి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చందుర్తి సర్కిల్ ప్రజలకు పోలీస్ అమరవీరుల దినోత్సవంలో భాగంగా నేటి శనివారం సిరిసిల్లలోని పద్మనాయక కళ్యాణ మండపంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఉన్నది కాబట్టి చందుర్తి సర్కిల్ లో గల ప్రజలు అందరూ స్వచ్ఛందంగా ఇట్టి మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసి విధి నిర్వహణలో అమరులైన పోలీస్ ల త్యాగం గుర్తుంచుకోవలిసిన బాధ్యత అందరికి ఉందని కోరారు.

అంబర్ పేట్ డివిజన్ కు చెందిన బి.నవీన్ కు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును అతనికి అందజేసిన రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్.

-గోల్నాక, అక్టోబర్ 25 (నిఘా న్యూస్):

పరమేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అరుణ్ పటేల్

ఉప్పల్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నివాసంలో ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ కలిసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు భారీగా దప్పు వాయిద్యాలతో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

ప్రమాదకరంగా మూల మలుపులు

తరచూ ప్రమాదాలు భయాందోళనలో వాహనదారులు

అశ్వారావుపేట, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): అశ్వారావు పేట మండలంలోని రెడ్డిగూడెం నుండి తోగ్గుడెం, తిరుమలకుంట వెళ్లే రహదారుల వెంట ఉన్న మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి.నిత్యం తొగ్గూడెం రహదారి గుండా వాహన దారులు, వ్యవసాయ కూలీలు, వివిధ గ్రామాల ప్రజలు ఈ రహదారి నుండే రాకపోకలు నిర్వహిస్తుంటారు.ముఖ్యంగా రాత్రి వేళలో ప్రయాణం చేయాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళనకు గురవుతున్నారు. నాలుగు చోట్ల మూల మలుపులు ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించు కోవడం లేదు. మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు ఉన్నా ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరగడంతో వాహనాలు దగ్గరికి వచ్చేదాక కనిపించడం లేదని, ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప గుర్తించరా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి హెచ్చరిక బోర్డులను కానీ,రాత్రి పూట కనిపించే విధంగా రోడ్ సేఫ్టీ రేడియం లైట్ లతో కాస్త అమర్చిన మూల మలుపుల ఏర్పాటు చేస్తే ప్రమాదాలను అరికట్టవచ్చు వాహనదారులు వాపోతున్నారు.

ప్రణాళికతో చదివి డాక్టర్ అవ్వండి

జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

వికారాబాద్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): వైద్య విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి ఏకాగ్రతతో చదవి డాక్టర్ పట్టా పొందుతారని కలెక్టర్ ప్రతిక్ జైన్ ఆకాంక్షించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.మల్లికార్జున్ అధ్యక్షతన రెండవ బ్యాచ్ ప్రథమ సంవత్సరం వైద్య విద్యలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు పరిచయ కార్యక్రమ వేడుకలు నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు నూతన వైద్య విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. నూతనంగా ప్రవేశాలు పొందిన వైద్య విద్యార్థులు ఉత్సాహంతో తరగతి గదిలలో ప్రవేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మమాలిని, జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య, ఆర్.ఎం.ఓ.డాక్టర్ వెంకటరమణ, వైద్య విద్యా బోధకులు, డాక్టర్లు, వైద్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలుగు సంక్షేమ భవన్ ముట్టడి

వలిగొండ, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణన్న విద్యార్థుల ఫ్రీజ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని సంక్షేమ హాస్టల్ కు మేస్ఛార్జిల్ రిలీజ్ చేసి సొంత భవనాలు ఏర్పాటు చేసి మెరుగైన వసతులు కల్పించాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వేముల రామకృష్ణ, నీల వెంకటేష్,రాజేందర్, అనంతయ్య, భూపేష్ సాగర్,సతీష్, రవి కుమార్ యాదవ్, శివ, రవీందర్, ప్రభాకర్ రెడ్డి, బలరాం, బాలయ్య,బాలస్వామి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 27న మూసి పునరుజ్జీవ సభ

విజయవంతం చేయాలని కోరిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్

అడ్డగూడూరు, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): ఈనెల 27న జరిగే మూసి పునర్జీవన సభను విజయంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. మండల పరిధిలోని మానాయికుంట బ్రిడ్జిపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూసి ప్రక్షాళన అనేక సంవత్సరాలుగా ఎంతోమంది చేయాలని అనుకున్నారు. కానీ ఎవరి వల్ల కాలేదు అది ఒక రేవంత్ రెడ్డి వల్లనే అవుతుంది అలాగే ఈ మూసి దాటేటప్పుడు నీరు తాగడం కోసం సెలివే తీసుకొని నీరు తాగేవాళ్ళం అంత పవిత్రంగా ఉండే మూసి ఇప్పుడు కలుషితమై మేకలు గేదెలు కూడా తాగే పరిస్థితి లేకుండా పోయింది. అందుకని ముసి పునర్జీవనం చెస్తే ముసి కింద ఉన్న లక్షల ఎకరాల పంట పండుతుంది అలాగే మంచినీరు త్రాగునీరు కూడా వస్తుంది.అందుకనే 27 తేదీ అడ్డగూడూరు మోత్కూర్, శాలి గౌరారం మండలాల నుంచి మూసి పునరుద్యోవం కోసం కనీసం 10 వేల మందితో వచ్చి సభను విజయవంతం చేయాలని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మండలంలో ఆరు చెక్ డాంలు నిర్మించామన్నారు. అలాగే మరో 5 చెక్ డ్యాంల నిర్మాణం కోసం రెడీగా ఉన్నాయని అన్నారు. అడ్డగూడూరు మండలానికి ఐటిఐ కాలేజ్, పతంజలి కంపెనీ, ప్రభుత్వ ఆఫీసులకి నూతన భవనాల ఏర్పాటుకు ప్రపోజల్ వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగయ్య యాదవ్, ఇటికాల చిరంజీవి,పిఎసిఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, వలంబట్ల రవి, జ్యోజి, గూడెపు పాండు, రాచకొండ రమేష్,బాలెంల సైదులు, బాలెంల విద్యా సాగర్, పాశం సత్యనారాయణ, లక్ష్మయ్య, సోమన్న, మనాయికుంట గ్రామ శాఖ అధ్యక్షులు దేశబోయిన వీరయ్య, కడారి శ్రీశైలం, తరాల శ్రీశైలం, మేడబోయిన శీను, మార్త లింగమల్లు, కడారి శ్రీను కడారి నాగరాజు, లింగమల్లు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

హమాలి కార్మికులకు.. వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

జిల్లా సిఐటియు నేతల డిమాండ్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం తడగొండ గ్రామంలో హమాలీ కార్మికుల సమావేశం సందర్భంగా గత కొన్ని సంవత్సరాల నుంచి హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, అలాగే 50 సంవత్సరాలు పైబడిన కార్మికులకు ఐదు వేల పెన్షన్ అందించాలని తీర్మానించారు. అలాగే హమాలి కార్మికులకు ఆరోగ్య భద్రత హెల్త్ కార్డులను అందించాలని, హమాలి కార్మికుల పిల్లలకు ప్రత్యేకంగా చూసి వారికి స్కాలర్షిప్ లు అందించాలని, ఇల్లు లేని పేదలు చాలామంది హమాలి కార్మికులలో ఉన్న సందర్భంలో వారిని గుర్తించి డబుల్ బెడ్ రూమ్ కట్టించాలని కోరారు. వారికి ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో నేతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వంలో కార్మికుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసినప్పటికీ, ఆ ప్రభుత్వం పూర్తిగా కార్మికుల విషయంలో విఫలమైనదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా కార్మికుల బతుకులు మారుస్తదని ఎన్నో ఆశలతో ఎదురుచూసినా కూడా నిరాశ నిస్పృహ ఎదురైతుందే తప్ప మరి ప్రభుత్వం వచ్చి దాదాపు పది నెలల నుంచి అయిన కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హమాలి కార్మికుల విషయంలో పట్టించుకోకుండా ఉండటం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం హమాలి కార్మికులను గుర్తించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించ వలసినదిగా రాజన్న జిల్లా సిఐటియు డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కమిటీ సభ్యుడు గురీజల శ్రీధర్, తడగొండ గ్రామ హమాలి సంఘం అధ్యక్షులు కోరే మల్లయ్య, కార్మికులు, రవీందర్, సిహెచ్ రాజశేఖర్, పరశురాములు, గజ్జె పీరయ్య, తోట మహేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా కమిషన్ సభ్యురాలికి సన్మానం

మేడ్చల్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): కొంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ కందాడి జ్యోత్స్న, రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా వారి నివాసంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా కందాడి సుదర్శన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరినీ గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడి కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు తగిన పదవులు అప్పగిస్తారని బడుగు బలహీన వర్గాల వాళ్ళందరికీ ప్రతి ఒక్కరికీ ఉన్నతమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లు నిర్మిస్తున్నారని, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆలోచించే ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ కార్యదర్శి లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, యువ నాయకులు సాయి కిరణ్,కౌడే సాయినాథ్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాన్ని చిన్నా భిన్నం చేసిన రోడ్డు ప్రమాదం

- ప్రమాదంలో కూతురికి గర్భస్రావం, తల్లిదండ్రులు కుమారుడికి తీవ్రగాయాలు
- అప్పులు చేసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు
- ప్రమాదానికి కారుకుడైన కారు డ్రైవర్ కు సపోర్ట్ చేస్తున్న పోలీసులు

అంబర్ పేట్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): రోడ్డు ప్రమాదం ఓ పేద కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. నల్గొండ చెరువుగట్టు జడల రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడానికి ఆటోలో వెళుతున్న వీరిని ఎదురుగా వేగంగా వచ్చిన కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోడ్రైవర్ మృతిచెందగా, ఆటోలో ప్రయాణిస్తున్న తల్లి, తండ్రి, కూతురు, మనవడికి తీవ్ర గాయాలు అయ్యాయి. కడుపుతో ఉన్న కూతురికి గర్భస్రావం అయింది. ఈ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కుటుంబం ఉపాధి కోల్పోయి అన్నమో రామచంద్ర అంటూ బిక్కుబిక్కుమంటూ చికిత్స కోసం లక్షలు ఖర్చు పెట్టుకుని ఆసుపత్రుల చుట్టూ తిరుగుతుంది. అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ రోడ్డు ప్రమాదానికి సంబంధించి బాధితుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. వారాసిగూడ కు చెందిన గోవింద్ రాజు, భాగ్య దంపతులు తమ కూతురు హారిక(25), మనుమడు తేజ(4)తో కలిసి గత సెప్టెంబర్ 17వ తేదీన సామూహిక వినాయక నిమజ్జనం రోజు నల్గొండ జిల్లా చెరువుగట్టు జడల రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడానికి బయలు దేరారు. ఇందుకుగాను వీరు వారాసిగూడ నుంచి ఆటో బుక్ చేసుకుని ఎల్బీనగర్ కు వెళ్లి అక్కడి నుండి బస్సులో చెరువుగట్టుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఉదయం వీరంతా కలిసి సైదాబాద్ జరుపుల సూక్య(35) ఆటో (టీఎస్ 1యూ ఎల్ 3882)ను బుక్ చేసుకొని ఎల్బీనగర్ కు వెళ్తుండగా మార్గ మధ్యలో చే నెంబర్ – జిందా తిలస్మాత్ మార్గంలో ఎదురుగా వేగంగా వచ్చిన కారు(టీఎస్ 07 హెచ్ డబ్ల్యు 7576) వీరి ఆటోను వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ సుక్యకు తీవ్ర గాయాలు కావడంతో అతడిని పోలీసులు ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరుసటి రోజు మృతి చెందాడు. అలాగే ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఐదు నెలల గర్భిణీ హారికకు గర్భస్రావం కావడంతో పాటు ఆమె రెండు కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఒక కాలుకు సర్జరీ అయ్యింది. తల్లి భాగ్య లక్ష్మి తలకు తీవ్ర గాయమై పక్కటెముకలు విరిగాయి. చెవిలో నుంచి రక్తం కారుతుంది. తండ్రి గోవిందరాజు కాలికి, మనుమడు తేజ మొహానికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసిన అంబర్ పేట పోలీసులు కారును నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదానికి కారకుడైన టిఆర్టికి చెందిన డి.జీవన్ జాషువాను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఓ కాంగ్రెస్ నాయకుడు ఒకరు జోక్యం చేసుకుని పోలీసులతో మాట్లాడి డ్రైవర్ కు స్టేషన్ బెయిల్ ఇప్పించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే సదరు నేత ప్రమాదంలో మృతి చెందిన ఆటో డ్రైవర్ కుటుంబానికి కొంత డబ్బు ఇచ్చి కేసు రాజీ చేయించినట్లు తెలిసింది. అయితే ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోవిందరాజు కుటుంబ సభ్యులను ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శలు వస్తున్నాయి. ఈ ప్రమాదంలో గాయపడిన గోవిందరాజు కుటుంబ సభ్యులు ఉపాధి కోల్పోయి దాదాపు మూడు లక్షల అప్పుచేసి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారని బంధువులు తెలిపారు. ప్రమాదంలో గర్భస్రావం అయిన కారణంగా హారిక పరిస్థితి దయనీయంగా మారిందని బంధువులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని పోలీసులను, ప్రమాదానికి కారకుడైన జీవన్ జాషువాను తాము సంప్రదిస్తే పట్టించు కోవడం లేదని బంధువుల ఆరోపించారు. ప్రమాదంలో మీ బిడ్డ హారిక చనిపోలేదు కదా అంటూ కారు డ్రైవర్ జీవన్ జాషువా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నాడని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

రహదారి నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

పటాన్ చెరు, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): వ్యాపారస్తులకు, వ్యాపార సముదాయాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నూతన సిసి రోడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ నుండి పాత మార్కెట్ మీదుగా గౌతమ్ నగర్ శాంతినికేతన్ పాఠశాల వరకు రెండు కోట్ల రూపాయలతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన రోడ్డు నిర్మాణం మూలంగా తమ వ్యాపారాలకు ఇబ్బంది కలగడంతో పాటు, పలు దుకాణాలలోకి వర్షపు నీరు వస్తుందని వ్యాపారులు ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ శుక్రవారం ఉదయం స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యాపారస్తులు, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రోడ్డును కొద్ది మేర తొలగించడంతో రోడ్డు వేయాలని, రెండు వైపులా డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించి నప్పుడే పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని తెలిపారు.

నేడు మద్దూరుకు రేవంత్ రాక

నారాయణపేట, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): నారాయణపేట జిల్లా మద్దూర్ మండలానికి చెందిన కల్లపు సతీష్ దశదినకర్మ సందర్భంగా నేటి ఈ వారం ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి మద్దూర్ కు వస్తున్నందున జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ హెలిప్యాడ్ నుండి ఇంటి వరకు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. రోడ్డు బందోబస్తు, హెలిప్యాడ్ చుట్టూ బారికేడ్స్ ఏర్పాటు, రూప్ టాప్ సెంట్రి లను, పార్కింగ్ స్థలాలను పరిశీలించి, సీఎం కాన్వాయ్ తదితర ఏర్పాట్లను, మద్దూర్ టౌన్ లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ.ఎండి.రియాజ్, కోస్గి సిఐ దస్రు నాయక్, ఎస్.బి.సిఐ రామ్ లాల్, ఎస్.ఐ.రామ్ లాల్, సంబంధిత అధికారులు మొదలగు వారు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ప్రవళిక ఎంపిక

పహాడీషరీఫ్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): తొమ్మిదవ తరగతి చదువుతున్న ప్రవళిక రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో, మరో ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయిలో ఎన్ని కావడం తనకు ఎంతో గర్వకారణం అని భవిష్య స్కూల్ కరస్పాండెంట్ రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల రంగారెడ్డి జిల్లాలో జరిగిన 68వ ఎస్జీటీ ఇంటర్నల్ లెవెల్ ఆటల పోటీలలో బాలాపూర్ మండల పరిధి శ్రీరామ కాలనీలోని భవిష్య పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలలో శ్రీరామ కాలనీ చెందిన 9వ తరగతి చదువుతున్న ప్రవళిక కబడ్డీ ఆటలో రాష్ట్రస్థాయికి ఎంపికైంది. మరో ముగ్గురు విద్యార్థులు ఖోఖోలో 7వ తరగతి చదువుతున్న ప్రణీత, 9వ తరగతి చదువుతున్న శివచరణ్, కబడ్డీలో 10వ తరగతి చదువుతున్న మహాలక్ష్మి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రాఘవేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ శిల్ప అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఆడడంతో ఆరోగ్యంతో పాటు పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు. మన జిల్లాకు రాష్ట్రానికి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తే ప్రతి ఒక్కరు జేజేలు పలుకుతారు అన్నారు. ప్రభుత్వం ఉన్నత పదవులను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శిల్ప, దేవేందర్, శ్రీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలిలో అత్యధికంగా సభ్యత్వ నమోదు జరగాలి

వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు

శ్రీకాకుళం, అక్టోబరు 25 (నిఘా న్యూస్): టెక్కలి నియోజక వర్గంలో అత్యధికంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు జరగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చన్నాయుడు పేర్కొన్నారు. కోటబొమ్మాళి మండల కేంద్రం కొత్తపేట టిడిపి కార్యాలయంలో టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల టిడిపి పార్టీ శ్రేణులతో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చన్న మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ద్వారా అన్ని విభాగాల్లో కార్యకర్తలకు, నాయకులకు రక్షణ, భరోసా ఉంటుందని అన్నారు. సుమారు రెండు లక్షల సభ్యత్వ నమోదు లక్ష్యంగా కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బోయిన రమేష్, బాగాది శేషగిరి, పినకాన అజయ్ కుమార్, జీరు భీమారావు, టిడిపి నాయకులు బోయిన గోవింద రాజులు, కింజరాపు హరి ప్రసాద్, కోరాడ గోవిందరావు,వెలమల కామేశ్వరరావు, వెలమల విజయలక్ష్మి, తర్ర రామకృష్ణ, బాలకృష్ణ, దూపాన వెంకట రమణా రెడ్డి, కల్లి లక్ష్మణ రెడ్డి, కల్లి నాగయ్య రెడ్డి, శైలజా, దమయంతి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి కి రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు కలిసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతి చారి, బెజ్జం యాదగిరి, కాయ ఉపేందర్, పబ్బు గణేష్, సింగారం రవీందర్,డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఆకుల సంధ్య తదితరులు పాల్గొన్నారు.

–రామంతపూర్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్):

ఫాంహౌజ్ లో పేకాట: 10 మంది అరెస్టు

ఘట్ కేసర్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): గుట్టు చప్పుడు గాకుండా ఫాంహౌజ్ లో పేకాట ఆడుతున్న 10 మందిని అరెస్టు చేసి నగదు, మోబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్న ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీసు స్టేషన్ పరిధి ప్రతాపసింగారంలో శుక్రవారం జరిగింది. పోచారం ఐటీసీ ఇన్ స్పెక్టర్ బి రాజువర్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పోచారం పోలీసు స్టేషన్ పరిధి ప్రతాపసింగారం లోని పిల్లి నాగరాజుకు చెందిన ఫాంహౌజ్ లో గుట్టు చప్పుడు గాకుండా మూడు ముక్కల పేకాట ఆడుతున్నారు. విషయం తెలుసుకున్న పోచారం పోలీసులు దాడి జరిపి బీబీనగర్ మండలం లక్ష్మి దేవిగూడెం గ్రామానికి చెందిన నోముల ప్రభాకర్ రెడ్డి(36), కెనరానగర్ కు చెందిన ఒంటెద్దు ప్రవీణ్ రెడ్డి(37), బోడుప్పల్ కేశవనగర్ కు చెందిన కంది రణదీప్ రెడ్డి(40), మేడిపల్లి బీంరెడ్డినగర్ కు చెందిన కొత్తకోట సుధాకర్ రెడ్డి(46). సరూర్ నగర్ కు చెందిన గడ్డం సత్యనారాయణ (56), ఉప్పల్ భరత్ నగర్ కు చెందిన పిల్లి నాగరాజు(49), బోడుప్పల్ కేశవనగర్ కు చెందిన మారెడ్డి తిరుపతిరెడ్డి(39), పిర్జాదిగూడకు చెందిన రాపోలు రాంరెడ్డి(49), బోడుప్పల్ కు చెందిన కే వి రెడ్డి(39), బోడుప్పల్ కేశవనగర్ కు చెందిన పారుపల్లి రాంరెడ్డి(38) లను అరెస్టు చేసి వారి వద్ద రూ.67,630 నగదు, 5 సెల్ ఫోన్ లు, 5 పేకాట సెట్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కు సన్మానం

సినీ నిర్మాత ప్రవీణ్ బృందం

తిరుపతి, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనే ప్రభుత్వ అధికారి ఎక్సైజ్, ప్రొబిషన్ అసిస్టెంట్ కమిషనర్ బాలకృష్ణను బాలాజీ నర్సింగ్ ఇన్స్టిట్యూట్ అధినేత, సినీ నిర్మాత ఎలమంచిలి ప్రవీణ్ ఆధ్వర్యంలో సినీ పరిశ్రమ ప్రముఖులు బాలకృష్ణ ఘనంగా సన్మానించారు. స్థానిక ఎం ఆర్ పల్లి లో గల ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఆఫీసు నందు అసిస్టెంట్ కమిషనర్ గా క్రొత్తగా నియమితులైన ఎన్ బాలకృష్ణ ని బాలాజీ నర్సింగ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత, సినీ నిర్మాత ఎలమంచిలి ప్రవీణ్ ఆధ్వర్యంలో సినీ డైరెక్టర్ సోమ సుందరం,సినీ కొరియోగ్రాఫర్ పవన్ విక్కీ, టిడిపి నాయకులు కరణం హిమత్, వంశీ రమేష్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ బాలకృష్ణ గతంలో కూడా తిరుపతిలో మంచి ఆఫీసర్ గా పేరు తెచ్చుకోవడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలలో తమతోపాటు పాలుపంచుకున్నారని కొనియాడారు. ఇటువంటి ప్రభుత్వ అధికారులు అరుదుగా ఉంటారని వారి విధులు నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకుంటారని అన్నారు.

ప్రెస్ క్లబ్ విజేతకు యాదవ సంఘం సన్మానం

తిరుపతి, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): ప్రతిష్టాత్మకంగా జరిగిన తిరుపతి ప్రెస్ క్లబ్ ఎన్నికలలో యాదవ యువకిశోరం సంయుక్త కార్యదర్శిగా 235 ఓట్లు తో ఎన్నికైన విజయ్ యాదవ్ (చెంచు బత్తయ్య) సందర్భంగా అఖిలభారత యాదవ సంఘం ఘనంగా సన్మానించారు. శుక్రవారం కె.ఆర్.రెసిడెన్సి నందు యాదవ సంఘం నాయకులు శంకర్ యాదవ్, మురళి యాదవ్, కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో దుశ్శాలవతో ఘనంగా సత్కరించి పుష్పాలను అందజేశారు. ఈ సందర్భంగా యాదవ నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం పరితపించే ఆత్మీయ సోదరుడు విజయ్ ను ప్రెస్ క్లబ్ లో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రతి జర్నలిస్టు మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత సేవ చేసి జర్నలిస్టుల మిత్రులకు కూడా సేవలందించాలని విజయ్ ను కోరారు. భవిష్యత్తులో జర్నలిస్టుల జిల్లా,రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదగాలని అన్నారు. కుల,మతాల ఆతీతంగా ప్రతి ఒక్క జర్నలిస్టుల కు సేవలందించారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బయాదవ్, ఏపీ యాదవ్ గణేష్ యాదవ్ ల తో పాటు పలువురు యాదవ సోదరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మితో బాల్య వివాహాలు తగ్గుముఖం

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పహాడీషరీఫ్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): కళ్యాణ లక్ష్మి పథకంతో బాల్య వివాహాలు తగ్గుముఖం పట్టాయని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మహేశ్వరం మండల ఎమ్మార్వో సైదులుతో కలిసి అధికారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మేనమామ లాగా పేదింటి ఆడబిడ్డలకు వివాహ సందర్భంగా ఆర్థిక సాయం అందజేశారు అన్నారు. దీంతో బాల్య వివాహాలు తగ్గుముఖం పడుతున్నాయన్నారు. కళ్యాణ లక్ష్మి ఇచ్చిన మహిళలందరికీ సీఎం రేవంత్ రెడ్డి తులం బంగారం బాకీ ఉన్నారన్నారు. దీపావళి పండుగ ముందుగా చెక్కులు అందజేయడంతో మహిళలు సంతోషంగా ఉన్నారన్నారు. అనంతరం తుక్కుగూడ మున్సిపల్ చైర్మెన్ బరిగెల హేమలత రాజు గౌడ్ మాట్లాడుతూ ఆడబిడ్డల వివాహాలకు కానుకలు ఇవ్వడం వలన వారిపై భారం తగ్గుతుందని అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ఈ కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఇలాగే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భవాని వెంకట్ రెడ్డి, మాజీ చైర్మన్ మధుమోహన్, ఫ్లోర్ లీడర్ శివ కుమార్, కౌన్సిలర్స్ బోధ యాదగిరి రెడ్డి, రాజమోని రాజు ముదిరాజ్, జపాల భావన సుధాకర్, బూడిద తేజస్విని శ్రీకాంత్ గౌడ్, బాకి విలాస్, సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, రెడ్డిగల్ల సుమన్, బాదావత్ రవి నాయక్, కమిషనర్ వెంకట్రామ్, మేనేజర్ పర్వతాలు, సోషల్ మీడియా ఇన్ఛార్జి శాపురం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 10,11 తేదీలలో.. డివైఎఫ్ఐ జిల్లా మహాసభలు

వలిగొండ, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ మహాసభలు నవంబర్ 10, 11 తేదీలలో వలిగొండ పట్టణ కేంద్రంలోని శివశక్తి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు కవిడే సురేష్, ధ్యానబోయిన యాదగిరి తెలిపారు. శుక్రవారం మహాసభల కరపత్రం ఆవిష్కరణ నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి యువజన పోరాటాలకు నిలయమైన వలిగొండ మండల కేంద్రంలో డివైఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలు రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యువతకు అనేక హామీలు ఇచ్చి ఇచ్చిన మాట మీద నిలబడలేక నిరుద్యోగ యువతను మోసం చేయడం మొదటి పనిగా పెట్టుకుందని వారు అన్నారు. మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా పేరుతో యువత ఉపాధి కల్పిస్తామని చెప్పి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అనే మాట ఊసే లేకుండా బిజెపి ప్రభుత్వ పరిపాలన ఉందని వారు అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలు అడపతడప అమలు జరుపుతున్న రంగారెడ్డి జిల్లాలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్ మాత్రం అమలు చేసిన పరిస్థితి లేదని వారు విమర్శించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ అవలంబించిన విధానాలు అవలంబిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి టిఆర్ఎస్ పట్టిన గతే పడుతుంది వారు అన్నారు. ఈ నేపథ్యంలో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తూ ఎప్పటికప్పుడు నిరుద్యోగ విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాల్లో ముందుండే డివైఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జరుగుమల్ల శ్రీకాంత్, మలుగ పాండు, షరీఫ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఫోటో ఎగ్జిబిషన్ ని తిలకించిన గవర్నర్

ఖమ్మం, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): ఖమ్మం జిల్లాలోని పర్యాటక ప్రదేశాలపై, వివిధ శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్, స్టాల్స్ ఆకట్టుకున్నాయి.వీటిని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తిలకించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న ఆయనకు కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ వివిధ శాఖల ద్వారా ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.పర్యాటక ప్రదేశాలపై సమాచార శాఖ, జిల్లా పర్యాటక శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను గవర్నర్ పరిశీలించారు.జిల్లాలోని జాఫర్ బావి, ఖమ్మం ఖిలా, లకారం లేక్ సస్పెన్షన్ బ్రిడ్జి, వైరా లేక్, పాలేరు రిజర్వాయర్,బోటింగ్, నేలకొండపల్లిలోని బుద్ధ స్తూపం, జమలాపురం వేంకటేశ్వర స్వామి టెంపుల్, కూసుమంచి శివాలయం, కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ మొదలైన పర్యాటక ప్రదేశాల వివరాలను కలెక్టర్ వివరించారు. వ్యవసాయ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ లో పంట రుణమాఫీ, డ్రం సీడర్ పద్ధతిలో వరి సాగు, సేంద్రియ వ్యవసాయం, హెల్త్ బెనిఫిట్స్ ఆఫ్ మిల్లెట్స్, ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకం, రైతులకు కలిగే ప్రయోజనాలు తెలుపుతూ ప్రదర్శించిన వాటిని గవర్నర్ పరిశీలించి అభినందించారు.గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఒకేషనల్ ట్రైనింగ్ శిక్షకులు, విద్యార్థినులు తయారు చేసిన చేతి వృత్తులను, ఇందిరా మహిళా శక్తి కి చెందిన చాగంటి లావణ్య మిల్లెట్ స్నాక్స్, సంచార విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల ప్రదర్శనను గవర్నర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ,ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య పాల్గొన్నారు.

హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ కింగ్ కోటి ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ ఆధ్వర్యంలో పి.జనార్దన్ రెడ్డి కూతురి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కార్యకర్తలు రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

–హైదరాబాద్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్):

సిపిఎం మధిర కార్యదర్శిగా సైదులు

మధిరఁ, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్నది ఎర్రజెండా కమ్యూనిస్టులే అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు.శుక్రవారం మండల పరిధి బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో సిపిఎం 8వ మండల మహాసభ ఊట్ల శంకర్రావు,దొంతి వీరాచారి, వెంకటాయమ్మ అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముందుగా పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకులు చేగొండి వీరయ్య ఆవిష్కరించారు. ఈ మహాసభకి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, చింతలచెరువు కోటేశ్వరరావు, శీలం నరసింహారావు హాజరై మాట్లాడారు. సిపిఎం ఎనిమిదవ మధిర మండల మహాసభలో సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి గా మంద సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో మందా సైదులు మూడోసారి ఎన్నికైనట్లు సిపిఎం జిల్లా పార్టీ తెలిపింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం సైదులు మాట్లాడుతూ, నాపై నమ్మకంతో మండల కార్యదర్శిగా నన్ను ఎన్నిక చేసినందుకు జిల్లా పార్టీకి మండల పార్టీ నూతన కమిటీకి నా ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ ప్రాంత ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తానని అలాగే పార్టీ విస్తరణకు కృషి చేస్తా అన్నారు.

అనాధ మైనర్ బాలిక రాజేశ్వరి ఆత్మహత్య

- న్యాయం చేయని శిశు సంక్షేమ శాఖ అధికారులు
- తెలంగాణ అనాధ హక్కుల సంస్థ అధ్యక్షుడు వెంకటయ్య

హైదరాబాద్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): ఉమ్మడి పాలమూరు జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో యజమాని వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న అనాధ మైనర్ బాలిక రాజేశ్వరి(16)కి న్యాయం చేయనప్పుడు తెలంగాణ రాష్ట్రంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో ఎంత మంది అధికారులు ఉండి ఏమి లాభమని అంజలీ తెలంగాణ అనాధ హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాధ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య ప్రశ్నించారు. రెండు రోజుల్లో గద్వాల జోగులాంబ జిల్లా డీడబ్ల్యూఓ, డీసీపీఓలతో పాటు సీడబ్ల్యూసీ చెల్డ్ వెల్ఫర్ కమిటీ సభ్యులని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. చేతకాకపోతే మంత్రి సీతక్క, సెక్రటరీ, కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం అయన మీడియాతో మాట్లాడుతూ అధికారులు న్యాయం చేయకుండా, అన్యాయం చేయడానికి ఉన్నట్లు ఉన్నారని ఆరోపించారు. ఆలా ఉంటే తక్షణమే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అనేక చోట్ల అనాధలపై, మైనర్ బాలికలపైన అత్యాచారాలు జరుగుతుంటే మంత్రి సీతక్క ఏ ఒక్క రోజు కూడా స్పందించ లేదన్నారు.

వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

రామసముద్రం, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): శుక్రవారం రామసముద్రం ఎంపీడీవో కార్యాలయం వద్ద వాలంటీర్ల సమావేశం ఏర్పాటు చేశారు.బలవంతంగా రాజీనామాలు చేయిచిన వాలంటీర్లను యదావిధిగా కొనసాగించాలి. వాలంటీర్ల బకాయి 4నెలల వేతనం చెల్లించి,10వేల గౌరవ వేతనం హామీని అమలు చేయాలి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల 60 వేల మంది వాలంటీర్లను అందులో బలవంతంగా రాజీనామాలు చేయిచిన వాలంటీర్లను యదావిధిగా కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని రెండు లక్షల 60 వేల మంది వాలంటీర్లందరిని కొనసాగిస్తామని, 10 వేల వేతనం వాలంటీర్లు అందరికీ ఇస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తుందని,ఇప్పటికీ వాలంటీర్ల బకాయి వేతనాలు కానీ, కొనసాగింపుపై స్పష్టతగానీ,పెంచుతానన్న వేతనంపై క్లారిటీ ఇవ్వటం లేదని ఆరోపించారు. తక్షణం కూటమి నాయకులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వాలంటీర్లు రోడ్డు మీదకు వచ్చి పోరాడడం మినహా మరొక దారి లేదని తెలిపారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో వాలంటీరు ఉద్యోగమే ప్రధాన ఆదాయ వనరుగా కుటుంబాన్ని పోషించుకుంటున్నారని తెలిపారు.కరోనా సమయంలో ప్రజలకు ప్రాణాలకు తెగించి పనిచేసినా ఉద్యోగ భద్రత లేక పోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తుందని,వాలంటీర్ల చేత బలవంతంగా రాజీనామా చేయించిన వాళ్లపై కఠిన చర్యలు తీసుకోని,రాజీనామాలు చేసిన వారిని తిరిగి విధులలోకి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్,వాలంటీర్ల అసోసియేషన్ నాయకులు ఫయాజ్,బాబాజాన్, వెంటా చలపతి,వెంకటరెడ్డి,సల్మా, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

జగన్ పరువు తీయడమే షర్మిల ఎజెండా

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): జగన్ ను అప్రతిష్ఠ పాలు చేయడమే ధ్యేయంగా షర్మిల విధానాలు వున్నాయని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఆయన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి రాజకీయంగా అన్యాయం చేయడం, ఆయనను అప్రతిష్ఠ పాలు చేయడమే షర్మిలమ్మ ధ్యేయంగా పెట్టుకుందని ఆరోపించారు. వైఎస్ షర్మిల చంద్రబాబుతో కలిసి జగన్ ను రోడ్డుకు ఈడ్చే ప్రయత్నం

చేస్తున్నారని విమర్శించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి బతికున్న సమయంలోనే షర్మిలమ్మకు, జగన్ము ఆస్తులు పంపకాలు చేశారని, షర్మిల వివాహమై 20 ఏళ్ల దాటుతుంటే ఇప్పుడు వాటా ఎలా వస్తుందని ప్రశ్నించారు. జగన్ కు చెల్లెలు షర్మిల అంటే అపారమైన ప్రేమ అని, రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత ఆయన వ్యాపారాల ద్వారా సాక్షి పత్రిక భారతదేశం వ్యాపారాల్లో చట్టబద్ధంగా న్యాయబద్ధంగా సంపాదించుకున్న డబ్బులు నుంచి 200 కోట్లు నగదు డబ్బులు ఆమెకు ఇచ్చారని, ప్రేమతో మరికొన్ని ఆస్తులు ఇచ్చేందుకు కూడా జగన్ ముందుకు వచ్చారని వివరించారు. సోదరి పై ప్రేమ చూపిన జగన్ ను షర్మిల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జగన్ మరో సోదరి సునీతతో కలిసి ఇబ్బందుల పాలు చేస్తే సహించమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, మన్నె సత్యం, పాతకోట మునివంశీధర్ రెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, నాయకులు పోసా భాస్కర్, గంజికుంట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్య యాత్ర జయప్రదం చేయండి

వలిగొండ, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): భువనగిరి స్థానిక ఎమ్మెల్యే కుంభవ అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న మూసి పునర్జీవనానికి మద్య తెలుపుతూ ఉదయం 11 గంటలకు ప్రజా అవగాహన చేస్తూ చేపట్టబోయే ప్రజా చైతన్య యాత్రకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరూ తరలిరావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ యాత్ర భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి చౌరస్తా నుండి మక్త అనంతారం మూసి బ్రిడ్జి వరకు కొనసాగుతుందని అని అన్నారు.

శ్రమదానం పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

ధర్మపురి, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండలం నందిమేడారం గ్రామంలో బాలుర గురుకుల పాఠశాలలో ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సదానందం స్వంత ఖర్చులతో నిర్వహిస్తున్న శ్రమదానం పనులను శుక్రవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో శ్రమదానం పనులను తన స్వంత ఖర్చులతో చేయిస్తున్న సదానందంను విప్ అడ్లూరి అభినందించారు. అనంతరం అడ్లూరి మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, విద్యార్థుల వసతి విషయంలో ఎటువంటి ఇబ్బందీ ఉన్న నా దృష్టికి తీసుకురావాలని, విద్యారంగం విషయంలో ప్రభుత్వం ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్, పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు, పాఠశాల యాజమాన్యం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం మండల మహాసభను విజయవంతం చేయండి

వలిగొండ, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఈనెల 29వ తేదీన మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో జరిగే సిపిఎం 8వ మండల మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు ఒక ప్రకటనలో కోరారు. సిపిఎం మండల మహాసభకు మండల వ్యాప్తంగా ఎంపిక చేయబడిన 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని ఈ మహాసభల జయప్రదం కోసం అందరూ ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం మూడు సంవత్సరాల కాలంలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్వహించిందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుపోవడమే కాకుండా గ్రామీణ స్థాయిలో నిరసనలు ఆందోళనలను నిర్వహించిందన్నారు. మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్య,ఆర్టీసీ బస్సుల సమస్య లాంటి వాటిపై పోరాడి ఫలితాలను సాధించిందని పేదలకు రేషన్ కార్డులు,ఇండ్లు,ఇండ్ల స్థలాలు లాంటి సమస్యలపై పోరాటాలు నడిపిందన్నారు. రైతంగా సమస్యగా ఉన్న బునాది గాని కాలువ నిధుల,పనుల పూర్తి కోసం కొట్లాడి నిధులను సాధించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు భవిష్యత్తు మరిన్ని ప్రజా

పోరాటాలను నిర్వహించేందుకు అక్టోబర్ 29న నిర్వహించనున్న మహాసభకు వివిధ వర్గాల ప్రజలు వ్యాపారస్తులు తమ హార్దిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని కోరారు.

నేటి నుంచి టీడీపీ సభ్యత్వ నమోదు

ఎమ్మెల్యే షాజహాన్ బాషా

రామసముద్రం, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శనివారం నుంచి నియోజకవర్గంలో సభ్యత్వసమోదు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్బాషా తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శనివారం ఉదయం 11 గంటలకు మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పార్టీ సభ్యత్వం తీసుకుంటారని తెలిపారు. తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలోని కార్యాలయాల్లో ఎమ్మెల్యేలు పార్టీ సభ్యత్వం తీసుకుని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలని రాష్ట్ర పార్టీ అధిష్టానం ఆదేశించిందన్నారు. నియోజకవర్గంలోని రామసముద్రం, నిమ్మనపల్లె, మదనపల్లె రూరల్, మున్సిపాలిటీలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఉదయం 11 గంటలకు పార్టీ కార్యాలయంలో హాజరై, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్

డోర్నకల్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ఆడబిడ్డలకు అండగా నిలుస్తూ ఆనాడు కాంగ్రెస్ పార్టీ కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రారంభించిందని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ అన్నారు, శుక్రవారం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 10 లక్షల ఆరోగ్యశ్రీ , ఉచిత 200 యూనిట్ల కరెంట్, 500 కే గ్యాస్ అందిస్తూ మిగిలిన రెండు హామీలను జనవరిలోపు నెరవేరుస్తామని వివరించారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు అందిస్తూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి లక్ష్యంగా అందిస్తున్నామన్నారు. రైతు సంక్షేమం కోసం రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ రైతు భరోసా వచ్చే ఖరీఫ్ సీజన్ నుండి పంట పండించే రైతుకు అందిస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవగాహన లేకుండా రాష్ట్ర ఖజానాను ఆగం చేసి అప్పుల పాలు చేశారని కాంగ్రెస్

ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సమిష్ఠ పాలన అందిస్తూ ప్రతి ఒక్కరికి అండగా నిలిచి ప్రజా పాలన అందిస్తామని నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని రామచంద్రనాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వీరన్న వైస్ చైర్మన్ కోటిలింగం పట్టణ అధ్యక్షుడు సుమేర్ మండల అధ్యక్షుడు జగదీష్, బత్తుల శ్రీనివాస్ తాల్లురి గంగాధర్, డిప్యూటీ తాసిల్దార్ స్వామి. ఎంపీడీవో శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వంతో భవిష్యత్తుకు భరోసా

తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్

రాయచోటి, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): టిడిపి పార్టీలో సభ్యత్వ నమోదు కార్యకర్తల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం నాడు పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ కార్యకర్తల భవిష్యత్తుకు ఎల్లప్పుడూ విలువ నిచ్చే టిడిపి పార్టీలో సభ్యునిగా చేరడం అంటే వారి భవిష్యత్తుకు భరోసా ఏర్పాటు చేసుకోవడం అని 26వ తేదీ నుండి సభ్యత్వ నమో దులో ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు కూడా పాల్గొని సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా ఒక్కసారి టిడిపి సభ్యత్వం పొందితే వారికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాటు అధినేత చంద్రబాబు భరోసా ఉన్నట్లేనని పెద్ద ఎత్తున రాజంపేట పార్లమెంట్ వ్యాప్తంగా ప్రతి మండలంలోని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కార్యకర్తల కష్టనష్టాలలో ఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీలో కుటుంబ సభ్యునిగా చేరే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ముగిసిన వెటర్నరీ జాతీయ సదస్సు

హాజరైన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): నాడు తాను తీసుకున్న నిర్ణయం ద్వారా వేలాది మంది విద్యార్థులకు ప్రయోజనకరంగా మారిందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. మండలంలోని గోపవరం పంచాయతీలో వున్న శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ కాలేజీలో శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో గత 3 రోజులుగా జరుగుతున్న జాతీయ సదస్సులో శుక్రవారం ముగింపు సమావేశానికి విశిష్ట అతిథిగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి హాజరయ్యారు. వివిధ రాష్ట్రాల నుండి ఇక్కడికి విచ్చేసిన ప్రొఫెసర్లు, సైంటిస్టులు, పీ హెచ్ డి విద్యార్థులు, అలాగే ఎస్.వి.ఎస్.బి.టి వెటర్నరీ విద్యార్థులను ఉద్దేశించి వక్తలు ప్రసంగించారు. నాడు తాను తీసుకున్న నిర్ణయం ద్వారా వేలాది మంది విద్యార్థులు ఇక్కడ వెటర్నరీ డాక్టర్లుగా శిక్షణ పొంది పశు వికాసానికి తోడ్పడుతూ మూగజీవాలకు సేవ చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ జెవి రమణ, డాక్టర్ డివిఆర్ ప్రకాశరావు న్యూఢిల్లీ, డాక్టర్ ఉమేష్ చంద్ర శర్మ న్యూఢిల్లీ, ప్రొఫెసర్ అండ్ డాక్టర్ కే వీర బ్రహ్మయ్య, ప్రెసిడెంట్ ఆఫ్ ఎస్.వి.ఎస్.బి.టి డాక్టర్ ఏజే ధమని, ప్రెసిడెంట్ డాక్టర్ సిహెచ్ శివప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజా కిషోర్, మాజీ ఎంపిపి రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మేనేజ్మెంట్ ఫెస్ట్ లు విద్యార్థులకు ప్రయోజనకరం

ప్రొద్దుటూరు, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): మేనేజ్మెంట్ ఫెస్ట్ లు విద్యార్థులకు ప్రయోజనకరమని కడప యోగివేమన యూనివర్శిటీ బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ సరిత తెలిపారు. శుక్రవారం మండలంలోని లింగాపురం లో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఉతోపియా 2 కె 24 జాతీయ స్థాయి మేనేజ్మెంట్ ఫెస్ట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అసోసియేట్ ప్రొఫెసర్ సరిత మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించటం పట్ల మేనేజ్మెంట్ వారు చూపిస్తున్న శ్రద్ధను అభినందించాలని, ఇందులో 5 ఈవెంట్లు ప్రతి విద్యార్థికి ఒక్కో రకమైన జ్ఞానాన్ని, అనుభవాన్ని చేకూర్చి మేనేజ్మెంట్ రంగంలోని వున్నవారికి ప్రయోజనం చేకూరుస్తున్నదన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ ఫెస్ట్ లో పాల్గొనేందుకు ఎంబిఏ చదివే ప్రతి విద్యార్థి అర్హుడేనని, ఇందులో లీడర్షిప్ లీగ్, హెచ్.ఆర్ గేమ్, మూర్కెటింగ్ మైండ్స్, బిజినెస్ ప్లాన్, బిజినెస్ క్విజ్ ఈవెంట్స్ నిర్వహించి, విజేతలుగా ఎంపికైన టీమ్ కు ప్రథమ బహుమతి 2000, ద్వితీయ బహుమతి 1500/-, తృతీయ బహుమతి 1000/- తో పాటు కన్సోలేషన్ బహుమతులు, సర్టిఫికేట్స్ ఇవ్వబడుతుందని వివరించారు. ఈ ఫెస్ట్ కు వివిధ ప్రాంతాల కళాశాలల నుండి 110 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎస్సార్టీటీ కళాశాల ప్రతి సంవత్సరం ఇటువంటి ఫెస్ట్ నిర్వహిస్తుందన్నారు. చైర్మన్

బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు బ్రతుకు తెరువు కోసం శారీరక కష్టం చేసేవారని, ప్రస్తుత పరిస్థితులలో మేదస్సుతో ఉపాధి పొందవచ్చని, ప్రతి విద్యార్థి క్రమక్షిణతో కష్టపడి చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, హెచ్ఓడి షబానా బీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను తనిఖీ

తంబళ్లపల్లె, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): తంబళ్లపల్లె మండలంలోని పలు పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ అభివృద్ధి పనులను శుక్రవారం క్వాలిటీ కంట్రోలర్లు విస్తృతంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ఎపిఓ అంజనప్ప ఆదేశాల మేరకు ఈసీ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు శేఖరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు నరసింహులు మండలంలోని ఆర్ ఎన్ తాండ, జుంజుర పెంట, కొటాల, గోపి దిన్ని పంచాయతీల్లో జరిగిన ఉపాధి హామీ నీటి నిలువ ఊట కుంటలు, వాలు భూముల్లో నీటి నిలువ కందకాలు తోబాటు పలు అభివృద్ధి పనులను క్వాలిటీ కంట్రోలర్లు తనిఖీలు నిర్వహించారు. ఉపాధి హామీ పనులలో చేపట్టిన పనులపై స్థానిక రైతులు, కూలీల తో మాట్లాడి చేసిన పనులతో జరిగిన అభివృద్ధి ఉపయోగకరంగా ఉందా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఉపాధి హామీ పనుల వల్ల భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. అనంతరం క్వాలిటీ కంట్రోలర్లు ఉపాధి హామీలో జరిగిన పనులపై వాటి ఉపయోగం పై సంతృప్తి వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో సైతం నీటి నిలువ పనులతో పాటు మొక్కలు పెంపకం సంరక్షించడంపై దృష్టి సారించాలని ఉపాధి హామీ కూలీలకు సూచనలు చేశారు. ఈ తనిఖీలలో ఉపాధి హామీ కూలీలతో పాటు రైతులు పాల్గొన్నారు.

ఈ మడుగులో అడుగు ఎక్కడ వేయాలో..!

బెల్లంకొండ, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): మండలంలోని పలు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి చిన్న పాటి చెరువు ను తలపిస్తుంది. చిన్నపాటి వర్షం కురిసిన రహదారిలో నీరు చేరి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాకపోకల సమయంలో ప్రమాదాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. వర్షపు నీరు ఎటు పోలేక అక్కడే తిష్ట వేయడంతో దుర్వాసన వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి గుంతను పూడ్చే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

తల్లికి వందనం పేరుతో.. మహిళలను మోసం చేస్తున్న చంద్రబాబు

చిల్లకూరు, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా సూళ్లూరు పేట నియోజకవర్గం అమ్మ ఒడిని కాపీ చేసి తల్లికి వందనం పెట్టిన చంద్రబాబు తల్లికి వందనం తీర్చలేని ఆడపడుచులు మోసం చేస్తున్న ఓటమి ప్రభుత్వం అని కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి. తెలుగుదేశం పార్టీ నేతలు దొంగల రూపంలో జనాల్లో తిరుగుతున్నారు. చంద్రబాబునాయుడు చెప్పింది చెయ్యడు.. చేసేది చెప్పడు. ఆయన అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్.. ఉచిత ఇసుక అంటే ఇసుకను తెలుగు తమ్ముళ్లు దోచుకోమని అర్థం. మద్యం షాపులు టెండర్ వెయ్యన్నాడంటే సిండికేట్లు అయ్యి దోచుకోండని అర్థం నీకు 15వేలు నీకు 15 అని చెప్పిన చంద్రబాబునాయుడు ఒక్కరికైనా ఇచ్చాడా..? అమ్మ ఒడి ఇవ్వలేదు నిరుద్యోగ భృతి ఇవ్వలేదు.. 50 ఏళ్లకు పించన్ ఇవ్వలేదు. అంతా మోసం నన్ను బెదిరిస్తే భయపడతానా. ప్రాణం పోయినా జగన్ తోనే ఉంటా ప్రత్యర్థులను ఎదురొడ్డి పోరాడతారాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చేదాకా నా పోరాటం ఆగదు చాపలు పరిచే నేతలు నన్ను బెదిరించాలని చూస్తున్నారు. గంగాప్రసాద్ లాంటి వాళ్లను నా జీవితంలో ఎంతో మందిని చూశాను.

దేవుడు భూమి దేవుడికే చెందాలి

- సంత స్థలం ఆక్రమణకు రాయలసీమ రౌడీలతో మాజీ మంత్రి ముఖ్య అనుచరుడి యత్నం
- పెబ్బేరు పట్టణ ప్రజల ధర్నా

పెబ్బేరు, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): వనపర్తి జిల్లా పెబ్బేరులో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయానికి చెందిన సంత భూమిలో పట్టాదారులు కాకుండా రియల్ వ్యాపారి మాజీ మంత్రి ముఖ్య అనుచరుడు అయిన నీలం గౌడ్ తన బలగంతో సంత స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలని చూడగా పెబ్బేరు ప్రజలు, సంత కాంట్రాక్టర్లు, పరిరక్షణ సమితి సభ్యులు మూకుమ్మడిగా అడ్డుకున్నారు. నీలం గౌడ్ అనే రియల్ వ్యాపారి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అండ దండలతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంత స్థలాన్ని ఆక్రమించుకున్న విషయం అందరికీ తెలిసిన విషయమే. ఆ సంతోషం కోసం పెబ్బేరు పట్టణ ప్రజలు ఎన్నో రోజులుగా ధర్నాలు చేస్తున్నారు. ఆ సంత వల్ల పలు జిల్లాలోని ప్రజలు ఇతర రాష్ట్రాల ప్రజలు ప్రయోజనాలు పొందుతున్నారని, ఆ సంత వల్లే పెబ్బేరు పట్టణ ప్రజల జీవనాధారం ఉన్నదని పట్టణ ప్రజలు వాపోయారు. ఆ సంత విషయంపై గతంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అండదండలు ఉన్నాయని పెబ్బేరు పట్టణ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారు. సంత స్థలం తనదంటూ కొందరు గూండాలను తన వెంట తెచ్చుకొని శుక్రవారం దర్జాగా హద్దులు పాతేందుకు సిద్ధమయ్యారు. జేసీబీలు, హిటాచీలు, టిప్పర్లు తెచ్చుకున్నారు. సంత బాటకు ఒక పక్కన కంకరను పోశారు. ఇదంతా గమనించిన ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు, కాంట్రాక్టర్లు, వివిధ పార్టీల నాయకులు అక్కడికి చేరుకొని ఆ పనులను అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన రియల్ వ్యాపారి తన మనుషులతో అడ్డుకోవడానికి వచ్చిన వారిపై ఉసిగొలపడంతో కొంతసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. రాళ్లతో దాడి చేశారు. గొడవ పెద్దదవుతుందని గ్రహించిన రియల్ వ్యాపారి అక్కడి నుంచి తన వాహనంలో పత్తా లేకుండా వెళ్లిపోయాడు. అక్కడి నుంచి పెబ్బేరు సుభాష్ చౌరస్తాకు వచ్చి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. అనంతరం పెబ్బేరు ప్రజలు, సంత కాంట్రాక్టర్లు, పరిరక్షణ సమితి సభ్యులు పెబ్బేరు పీఎస్ లో కంప్లైంట్ ఇచ్చారు. దేవుడి భూమి దేవుడికే చెందాలని, ఇతరులు వచ్చి దానిని కబ్జా చేయకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు. రియల్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని, సంత స్థలానికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

పశుగణనను ప్రారంభించిన కలెక్టర్

16రకాల పెంపుడు జంతువుల వివరాలు నమోదు

పెంపుడు జంతువుల గణనకు ప్రజలు సహకరించాలి

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ పాడి, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు చేతుల మీదుగా ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాలుగు నెలల పాటు నిర్వహించనున్న కార్యక్రమంలో పాడి పశువులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, కుక్కలు, కోళ్లు ఇలా 16 రకాల జంతువుల లెక్కను పక్కాగా సేకరించనున్నారు. ప్రతి ఐదేళ్లకోసారి దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో తాజా లెక్కలను కచ్చితంగా ఘణనను. చేయడానికి జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారులు సిద్ధంగా ఉన్నారని పశు సంవర్ధక శాఖ అధికారులు సిబ్బందితోపాటు గోపాల మిత్రులు ఇతర ఔట్సోర్సింగ్ సిబ్బందిని కూడా ఈ గణనలో వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకోసం సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామన్నారు. గ్రామ, పట్టణ స్థాయి నుంచి ఇంటింటిని సందర్శించి 16 రకాల పెంపుడు జంతువుల వివరాలు పక్కాగా నమోదు చేయడానికి సిబ్బంది ఇంటింటికి వస్తారు. ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. టి. సుధాకర్ సహాయ సంచాలకులు డా. జి ప్రభు రాజు సిబ్బంది పాల్గొన్నారు.

సిబిఆర్ ప్రసాద్ ఇండోర్ స్టేడియంలో...

రాష్ట్ర స్థాయి క్యారం పోటీలు

హైదరాబాద్, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): రంగారెడ్డి జిల్లా గొల్లూరు సిబిఆర్ ప్రసాద్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి క్యారం పోటీలను నిర్వహిస్తున్నారు.ఈ పోటీలలో ఆదిత్య ముందంజలో ఉన్నారు. విఎస్‌కె నాయుడు (ఆర్.బి.ఐ) ప్రవీణ్ పై 14-23,25-5,25-17 స్కోర్ తో , జగన్ (రైల్వేస్) లలిత్ స్వామి పై 15-4,9-8, స్కోర్ తో నందకుమార్ శరత్ పై 25-, 25-4 స్కోర్ తోవిజయం సాధించారు. అలాగే సాగర్ జి.రవి పై 25-17,25-16 స్కోర్ తో, డి. రవీందర్ గౌడ్ (ఏజి ఆఫీస్) హేమంతకుమార్ పై 25-0,25-1 స్కోర్ తో విజయం సాధించారు.

రేపు కడపలో...

సీమ సాహిత్యంపై 137వ సదస్సు

ప్రొద్దుటూరు, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): ఈ నెల 27 ఆదివారం జిల్లా కేంద్రమైన కడప నగరంలోని సిపి బ్రౌన్ పరిశోధన కేంద్రం నందు నెలనెలా సీమ సాహిత్యం 137వ సదస్సు నిర్వహిస్తున్నామని పట్టణానికి చెందిన విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు మూలే రామమునిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయలసీమ జానపద కళా వైభవం అనే అంశంపై ఈ సదస్సులో తాను వక్తగా పాల్గొంటున్నానని వివరించారు. కావున జిల్లా వ్యాప్తంగా వున్న సాహిత్యాభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్ డైట్ కళాశాల మూసివేసే కుట్ర

కళాశాలలో ప్రవేశానికి వెబ్ కౌన్సిలింగ్ ప్రారంభించాలి

లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్ రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): 60 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న హైదరాబాద్ నేరెడ్ మెట్ డైట్ కళాశాలకు వెబ్ ఆప్షన్ కల్పించకుండా కళాశాలను మూసివేసే కుట్ర జరుగుతుందని రాష్ట్ర గెస్ట్ లెక్చరర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కస్తూరి రవీందర్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థలు, ప్రైవేట్ కళాశాలల్లో డిప్లొమా ఇన్ ఎలమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సులో ప్రవేశానికి గత జులై 10వ తేదీన డిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. అయితే ఈ నెల 23 వ తేది నుండి వెబ్ కౌన్సెలింగ్ కై కన్వీనర్ ప్రకటించిన ఆనుమతి పొందిన కళాశాలల జాబితాలో 9 జిల్లాలకు చెందిన 9 ప్రభుత్వ డైట్ ప్రైవేట్ కళాశాలల పేర్లు మాత్రమే ఉన్నాయి. కాగా హైదరాబాద్ నేరెడ్ మెట్ కు చెందిన ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ పేరు లేకపోవడం మరీ దారుణమని, ఏ ఒక్క ప్రైవేట్ కళాశాల పేరు కూడ లేదని పేర్కొన్నారు. గత 60 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న హైదరాబాద్ నేరెడ్ మెట్ ఉపాధ్యాయ శిక్షణా సంస్థను ప్రభుత్వం తన రాజకీయ లబ్ది కోసం మూసివేసే కుట్ర చేస్తున్నట్లు తెలుస్తుంది అన్నారు. ఈ చర్య వల్ల ఉపాధ్యాయ విద్య పట్ల ప్రభుత్వ వైఖరి స్పష్టమ వుతుందన్నారు. ఈ సంస్థలో డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ కోర్స్ మొదటి సంవత్సరంలో తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మీడియంలో 50 సీట్ల చొప్పున మొత్తం 150 సీట్లున్నాయి. హైదరాబాద్ రాష్ట్ర రాజధాని కావడంతో, ప్రధానంగా ఓల్డ్ సిటీకి చెందిన ముస్లిం మైనారిటీ, బీసీ, ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందిన, ఇతర జిల్లాలకు చెందిన విద్యార్థులు మెరుగైన విద్యావకాశాల కోసం డైట్ పై ఆధారపడతారు. ఈ కారణంగా వికారాబాద్, మహబూబ్ నగర్ లాంటి ఇతర జిల్లాలకు వెళ్ల వలసిరావడం వలన అనేక సమస్య ఎదుర్కొవలసి వస్తుంది. ఇప్పటి కైనా ప్రభుత్వం జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణా విద్యా కమిషన్, ప్రొఫెసర్ కోదండరామ్, విద్యావేత్తలు, సంబంధిత పాఠ శాల విద్యాధికారులు వెంటనే స్పందించి అభ్యర్థులకు వెబ్ ఆప్షన్ ద్వారా ఈ కళాశాలను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించాలని రాష్ట్ర గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కస్తూరి రవీందర్, ఉపాధ్యక్షుడు జహీరుద్దీన్ ప్రభుత్వాన్ని కోరారు.

రాజన్న హుండీ లెక్కింపులో ఉద్యోగి చేతివాటం

40 వేలు రికవరీ చేసి

కాంట్రాక్టు ఉద్యోగిని ఇంటికి పంపిన వైనం

తరచూ జరుగుతున్న దొంగతనాలు

చర్యలు తీసుకోని అధికారులు

వేములవాడ, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో గురువారం జరిగిన హుండీ కౌంటింగ్ జరుగుతున్న సమయంలో కాంట్రాక్టు ఉద్యోగి విజయ్ చేతివాటం 40 వేల రూపాయలు తస్కరించి, బయటకు వెళ్తున్న సమయంలో అనుమానం వచ్చిన ఎస్పీఎఫ్ సిబ్బంది కాంట్రాక్టు ఉద్యోగి విజయ్ ని తనిఖీ చేయగా, 40 వేల రూపాయలతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుపడ్డాడు. ఈ విషయాన్ని ఆలయ ఈవో వినోద్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, గుట్టు చప్పుడు కాకుండా నలభై వేల రూపాయలు రికవరీ చేయించి, వెంటనే విధుల నుండి తొలగించినట్లు తెలిసింది. కాగా,గతంలో కూడా హుండీ కౌంటింగ్ లో ఇలాంటి సంఘటనలు జరిగిన కూడా బాధ్యులపై చర్యలు తీసుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో, ప్రతిసారి హుండీ కౌంటింగ్ లో ఎవరో ఒకరు ఇలాంటి సంఘటనలకు పాల్పడుతూనే ఉన్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు హుండీ దొంగతనాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేశారు.

ఏసీబీ వలలో ఫుట్కేసర్ మున్సిపల్ ఏఈ

- ఇంట్లో 80 వేల లంచం తీసుకుంటూ దొరికిన వైనం
- ఏసీబీ రంగారెడ్డి యూనిట్ డీఎస్పీ అనంద్ కుమార్

ఘటకేసర్, అక్టోబర్ 25(నిఘా న్యూస్): వినాయక నిమిజ్జనం సందర్భంగా క్రేన్‌లు ఏర్పాటు చేసిన కంట్రాక్టర్‌కు బిల్లులు మంజూరు చేసేందుకు రూ.80 వేలు లంచం తీసుకుంటు ఫుట్ కేసర్ మున్సిపల్ ఏఈ రాజశేఖర్, వర్క్ ఇన్ స్పెక్టర్ సన్నీ లను ఏసీబీ అధికారులు శుక్రవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ రంగారెడ్డి యూనిట్ డీఎస్పీ అనంద్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఫుట్ కేసర్ మున్సిపల్ కాంట్రాక్టర్ శివరాత్రి కుమార్ వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా టెండర్ లో పాల్గొని ఎదులాబాద్ లక్ష్మీ నారాయణ చెరువు వద్ద 3 క్రేన్ లను ఏర్పాటు చేశాడు. అందుకు సంబందించిన రూ.10 లక్షల బిల్లులు రావలసి ఉండగా బోడుప్పల్ కార్పోరేషన్ ఏఈ మంగురావు రాజశేఖర్ ప్రస్తుతం ఫుట్ కేసర్ మున్సిపల్ ఇంచార్జి ఏఈ గా భాధ్యతలు నిర్వహిస్తున్నాడు. అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్ స్పెక్టర్ గా మేడే సున్నీలు పలు కారణాలు చెబుతూ జాప్యం చేస్తున్నారు. బిల్లు మంజూరు కావాలంటే రూ.1.5 లక్షలు లంచం డిమాండ్ చేశారు. చేసేది లేక ఏసీబీ అధికారులను సంప్రదించాడు. వారి సూచనల మేరకు ఏఈ కి రూ.80 వేలు, వర్క్ ఇన్ స్పెక్టర్ కు రూ.30 వేలు యిచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. శుక్రవారం మద్యాహ్నం లంచం డబ్బులు యిచ్చేందుకు బోడుప్పల్ కార్పోరేషన్ కార్యాలయానికి వెళ్లగా ఆఫీసులో వద్దు ఇంటి వద్ద తీసుకుంటానని వెళ్లాడు. కాంట్రాక్టర్ కుమార్ ఏఈ రాజశేఖర్ కు అతని ఇంట్లో లంచం యిస్తుండగా ఏసీబీ రంగారెడ్డి యూనిట్ డీఎస్పీ అనంద్ కుమార్ సిబ్బందితో కలిసి రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకుని ఫుట్ కేసర్ మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. మున్సిపాలిటీలో అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్ స్పెక్టర్ మేడె సున్నీ కి ఫోన్ ఫే ద్వారా రూ.30 వేలు పంపటంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. తీసుకున్న లంచం డబ్బులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఎవరెవరి పాత్ర ఉంది ఇంకేవరైనా ఉన్నారా అనే అంశంపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. లంచం తీసుకున్న ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలించి కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఏసీబీ, డీఎస్పీ అనంద్ కుమార్ తెలిపారు.

అటవీ సిబ్బందిపై ఎలుగుబంటి దాడి

కదిరి నాయుడు పల్లెలో ఎలుగుబంట్లు కలకలం

మర్రిపాడు, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): మర్రిపాడు మండలం కదిరి నాయుడు పల్లి అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం అటవీశాఖ బేస్ క్యాంప్ సిబ్బంది రోషయ్యపై రెండు ఎలుగుబంట్లు దాడి చేశాయి. దాడిలో రోశయ్య చేతికి గాయమైంది. అటవీ శాఖ అధికారులు తెలిపిన వివరాల మేరకు పెట్రోలింగ్ నిర్వహించేందుకు ఐదుగురు సిబ్బంది అడవిలోకి వెళ్లారు. అడవిలో ఒకరి వెనుక ఒకరు నడుస్తుండగా చివరగా ఉన్న రోషయ్యపై పొదల చాటున ఉన్న రెండు ఎలుగుబంట్లు ఒక్కసారిగా దాడి చేశాయి. అప్రమత్తమైన సిబ్బంది ఎలుగుబంట్లను చెదరగొట్టి రోషయ్యను కాపాడారు. గాయపడిన రోశయ్యను మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు.

నేటి నుంచి ఫిబ్రవరి 28 వరకు పశుగణన

- దీపావళి నుంచి మూడు గ్యాస్ సిలిండర్లు
- జనవరిలో అమ్మకు వందనం కోసం ప్రణాళిక
- మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, అక్టోబరు 25 (నిఘా న్యూస్): 21వ అఖిల భారత పశు గణనలో భాగంగా అక్టోబర్ 25 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు రాష్ట్రంలోని 1.50కోట్ల కుటుంబాలకు చెందిన పశువుల వివరాలను నమోదు చేయనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.కోటబొమ్మాలి మండలం పెద్ద బమ్మిడిలో శుక్రవారం పశు గణనను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ గణనలో వ్యవసాయ పరికరాల వివరాలనూ సేకరిస్తారని, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, భూమిలేని కుటుంబాలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న పశు సంవర్ధక రంగాన్ని మెరుగు పరచడానికి అవసరమయ్యే నిధులు, పథకాల రూపకల్పన, అమలు, పర్యవేక్షణకు ఇది ఉపయోగపడుతుందని చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా 17,244 గ్రామాలు,పట్టణాల్లోని 3,929 వార్డుల్లో గృహ, గృహేతర వ్యక్తుల నుంచి వివరాలు తీసుకుంటారని,ఇందుకోసం 5,390 మంది సిబ్బంది, 1,237 మంది పర్యవేక్షకులు, 45 మంది స్క్రూటినీ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొంటున్నారని వివరించారు.వీరికి ట్రావెలింగ్ కిట్లు,60వేల వాల్ పోస్టర్లు, 1.50కోట్ల గృహ స్టిక్కర్లు, 8వేల ఐడీ కార్డులు అందించామని పేర్కొన్నారు.పశుగణన పూర్తయిన ఇంటి తలుపుపై స్టిక్కర్ వేస్తామని అన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నామని, అందులో భాగంగానే దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా నాలుగు వేల రూపాయలు పింఛను ప్రతి నెల ఒకటో తేదీన అందిస్తున్నామని చెప్పారు.

ఈ దీపావళి నుంచి ఏటా మూడు సిలిండర్లు ప్రతి నాలుగు నెలలకు ఒకటి చొప్పున ఇస్తున్నామని ప్రకటించారు.అమ్మకు వందనం జనవరి నెలలో ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆ దిశగా కృషి చేస్తున్నామన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కూడా వీలైనంత త్వరగా ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నా, అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టి ముందుకు సాగుతున్నా మన్నారు. ప్రభుత్వంపై ఎంతో బృహత్తర బాధ్యత ఉన్నదని అచ్చెన్నాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ

జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.మురళీధర్, డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వి.జైరాజ్,జిల్లా జనాభా లెక్కల నోడల్ అధికారి డాక్టర్ జి. నారాయణరావు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.లోకనాధం, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎం.ప్రజ్ఞాచైతన్య, పశు సంవర్ధక సహాయకుడు, సెన్సస్ ఎన్యుమరేటర్ ఎం. బలరాం, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ,వెలమ విజయలక్ష్మి, పూజారి శైలజ, మాజీ సర్పంచ్ శిమ్మ నారాయణరావు, స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భీమలింగం కాలువను సర్వే చేసిన అధికారులు

వలిగొండ, అక్టోబర్ 25 (నిఘా న్యూస్): వలిగొండ మండలంలో గత వారం రోజులుగా భీమలింగం కాల్వ అభివృద్ధి కోసం నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో కాలువ పరిశీలన జరుగుతుంది. ఈ కాల్వ పరిశీలనతో భీమలింగం కాల్వ అభివృద్ధి కోసం నిధులు మంజూరుకై ఎస్టిమేషన్ జరుగుతుంది. దీనితో ఈ ప్రాంత రైతులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా సాగునీరు అందనుంది. శుక్రవారం ఆత్మకూరు మండలం పల్లెర్ల స్టేజి నుండి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం కాల్వ వరకు నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో కొలత చేపట్టారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం, నీటిపారుదల శాఖ వర్క్ఇన్స్పెక్టరులు రాపోలు కూమార్, మంటి రమేష్, బుంగమట్ల సాయి మల్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com